
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక  epaper.samajikatelangana.in

Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 258 | శనివారం 16-05-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-





## పెట్రోల్,డీజిల్ ధరల పెంపు

- లీటర్‌పై కనీసంగా రూ.3 పెంపు
- శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి.
- ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీల నిర్ణయం

న్యూఢిల్లీ,
ఊహించినట్లుగానే.. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న సంక్షోభం నేపథ్యంలో.. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి. అయినప్పటికీ.. ప్రభుత్వరంగ చమురు కంపెనీలు దాదాపు 11 వారాల పాటు ఇంధన ధరలను స్థిరంగా ఉంచాయి. అయితే, అవి తీవ్ర ఆర్థికఒత్తిళ్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో.. లీటరుకు రూ.3 పెంచి వాహనదారులపై కొంత భారాన్ని మోపాయి. 2022 ఏప్రిల్ నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు మారలేదు. అయితే, లోక్‌సభ ఎన్నికలకు ముందు 2024 మార్చిలో లీటరుకు రూ.2 చొప్పున తగ్గించాయి. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో

-మిగతా 2 లో

# 2034 వరకు నేనే ముఖ్యమంత్రి

## ఆ తరవాత జాతీయ రాజకీయాల్లోకి వెళతా



- రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తా
- రాహుల్ తరవాత సెకండ్ ప్లేస్ ఆక్రమిస్తా
- దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే రాహుల్ గాంధీ లక్ష్యం
- కాని ఆయనకు ప్రధాని కావాలనే కోరిక లేదు
- గాంధీ కుటుంబానికి దేశం పట్ల విశ్వాసం ఉంది
- పదిశాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తా
- రాహుల్ గాంధీని ప్రధానిని చేసిన తర్వాత.. ఆయన ఏ బాధ్యతలు అప్పగించిన తీసుకుంటా
- సీఎం రేవంత్ రెడ్డి మరోమార్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, సామాజిక తెలంగాణ
తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2034లో రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించి జాతీయ రాజకీయాల్లోకి వెళ్తానని చెప్పారు. అప్పటి వరకు తానే సీఎంగా ఉంటానన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమని చెప్పారు. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి రాహుల్ తర్వాతి స్థానంలో ఉంటానని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు. ఆయనకు ప్రధాని కావాలనే కోరిక లేదని.. ఆ పదవికి పోటీ పడాలని తాను ఒప్పించానని రేవంత్ చెప్పారు. గాంధీ కుటుంబానికి దేశం పట్ల విశ్వాసం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

-మిగతా 2 లో



## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ

- జూన్ 2న ఆదిలాబాద్ నుంచి రెండో విడత ప్రారంభం
- గూడులేని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు
- జాయింట్ సర్వేతో భూ సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం

హైదరాబాద్, సామాజిక తెలంగాణ
పేద కుటుంబానికి సొంత ఇల్లు అనేది కేవలం నివాసం మాత్రమే కాదని, అది వారి ఆత్మ గౌరవానికి, భద్రమైన భవిష్యత్తుకు ప్రతీకని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరును నిరంతరం కొనసాగించే ప్రక్రియగా చేపట్టిందన్నారు. గూడులేని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు సమకూర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వని విధంగా ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో (వంద శాతం సబ్సిడీతో) పేదల ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి తెలంగాణ ప్రభుత్వం దేశానికి తలమానికంగా నిలిచిందన్నారు. రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో నిర్వహిస్తున్న సమావేశాల్లో భాగంగా శుక్రవారం

-మిగతా 2 లో



## పెట్రోల్ ధరల పెంపు.. మోసపూరితం

- రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు
- నీట్ పరీక్ష రద్దు కేంద్రం వైఫల్యమే..
- తెలంగాణ ప్రజల మధ్య చిచ్చు పెట్టడమే ఆ పార్టీ టార్గెట్
- పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

మెదక్ సామాజిక తెలంగాణ
పెట్రోల్, డీజిల్ ధరలను రూ.3 పెంచడం ప్రజలకు భారంగా మారిందని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సంగారెడ్డిలో నిర్మలా జగ్గారెడ్డి నివాసంలో శుక్రవారం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. నాలుగు రాష్ట్రాల ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వం ధరల పెంపు చేపట్టడం మోసపూరితం.. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్టేనని విమర్శించారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలపై ఈ నిర్ణయం తీవ్ర ప్రభావం

-మిగతా 2 లో




# నీట్ రీఎగ్జామ్..

### జూన్ 21న నిర్వహణ

- అదే నెల 14 నుంచి విద్యార్థులకు అడ్మిట్ కార్డులు
- ఉచితంగానే రీ ఎగ్జామ్‌కు అందరికీ ఎంట్రీ
- వచ్చే ఏడాది నుంచి ఆన్‌లైన్‌లోనే పరీక్ష
- ఎంట్రన్స్ పరీక్షల్లో సమూల మార్పులు
- విద్యార్థులకు భరోసా ఇచ్చిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర

2 లో

గతంలో ఎగ్జామ్ రాసిన వారికి ఫీజు రిటర్న్

## ముందుగానే నైరుతి రుతుపవనాలు



- ఏపీ, తెలంగాణకు వర్ష సూచన
- ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు సాధారణం కంటే ముందుగానే
- మే 26న కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందంటున్న వాతావరణ శాఖ
- రుతుపవనాల ప్రభావంతో దక్షిణ భారతంలో ఉష్ణోగ్రతలు తగ్గి ఉక్కపోత తగ్గే అవకాశం
- ఏపీలో అల్పపీడనం ప్రభావంతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం
- గంటకు 30--40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ
- తెలంగాణలోనూ కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం

2 లో



## ఎన్నికలు కాగానే పెట్రోల్ ధరలు పెంచారు

- మోడీ వైఫల్యానికి ఇది నిదర్శనం
- మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శ

హైదరాబాద్,
ఎన్నికలు పూర్తి కాగానే పెట్రోల్ ధరలు పెంచి బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశంలో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు అందరూ ఊహించిన విధంగా పెట్రోల్ డీజిల్ పెంచకుండా ఆపారన్నారు. ఎన్నికలు పూర్తికాగానే ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం కూడా కాకముందే

-మిగతా 2 లో




## రూపాయి విలవిల

- చరిత్రలో మొదటిసారిగా డాలర్‌తో మారకపు విలువ రూ. 96లకు దిగువన నమోదు
- ఈ సంవత్సరం 6 శాతం నష్టం
- వేగంగా రూపాయి క్షీణత
- 96-98 వరకు క్షీణించే అవకాశం
- భారీగా పెరుగుతున్న దిగుమతుల బిల్లు

న్యూఢిల్లీ: సామాజిక తెలంగాణ
అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి మారకపు విలువ శుక్రవారం నాడు భారీగా పతనమైంది. చరిత్రలో మొదటిసారి డాలర్‌తో రూపాయి విలువ 96.14 రూపాయలకు క్షీణించింది. చివరికి 95.86 వద్ద కనిష్టస్థాయిలో ముగిసింది. ఈ సంవత్సరం ఇప్పటి వరకు రూపాయి 6 శాతానికి పైగా పతనమైంది. ఇరాన్ యుద్ధ ప్రభావం పెరగడంతో ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. దీంతో గడిచిన ఆరు ట్రేడింగ్ సెషన్లలో రూపాయి అత్యంత వేగంగా 2 శాతం మేర క్షీణించింది. అమెరికాలో బలమైన రిటైల్ అమ్మకాలు, స్థిరమైన కార్మిక మార్కెట్ డేటా, ఫెడరల్ రిజర్వ్ భారీగా వడ్డీ రేట్లను తగ్గిస్తుందనే అంచనాలను తగ్గించడంతో డాలర్ ఇండెక్స్ బలపడింది.

-మిగతా 2 లో



## ఆత్మహత్యలు కావు.. వ్యవస్థలు చేసిన హత్యలు

- నీట్ విద్యార్థుల ఆత్మహత్యపై రాహుల్ ఆందోళన
- ప్రభుత్వం ఎప్పుడు కళ్లు తెరుస్తుందని ప్రశ్న

న్యూఢిల్లీ, సామాజిక తెలంగాణ
నీట్ పరీక్షల రద్దుతో ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థులవి వ్యవస్థలు చేసిన హత్యలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నీట్ పరీక్షలకు సంబంధించిన ఆత్మహత్య ఘటనలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల కుంభకోణాలు, అవినీతి కారణంగా విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతోందని ఆరోపించారు. సోషల్ మీడియా వేదికగా రాహుల్ గాంధీ పోస్టు పెట్టారు. లఖింపూర్ ఖేరీకి చెందిన 22 ఏళ్ల హృతిక్ మిశ్రా చివరిసారిగా 'నేను ఇకపై పోటీ పరీక్షలు రాయను' అని చెప్పిన మాటలను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. మూడోసారి నీట్ పరీక్ష రాస్తున్న హృతిక్, పరీక్ష రద్దు కావడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్య

-మిగతా 2 లో

### ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ ను కలిసిన ఎస్సీ ఎస్టీ కమిషన్

## మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ

-పోలిస్టేషన్ కు వచ్చే బాధితులకు సత్వరం న్యాయం జరిగేలా చూడాలి
-పోలీసు వ్యవస్థ పై ప్రజలకు మరింత నమ్మకం పెరిగేలా చర్యలు తీసుకోవాలి
-కమిషనర్ ను కోరిన ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ



(రంగారెడ్డి జిల్లా ప్రతినిధి)/సామాజిక తెలంగాణ
ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషిని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఫ్యూచర్ సిటీ కమిషనర్ గా తరుణ్ జోషి రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రజలకు పోలీసులకు మధ్య ఫ్రెండ్లీ పోలీసు విధానం మరింత మెరుగుపడేలా చూడాలని కమిషనర్ ను కోరారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితులకు సత్వరం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులంటే ప్రజలకు భయం కంటే న్యాయం చేస్తారనే నమ్మకం కలిగేలా పోలీసు వ్యవస్థ తయ్యారవాలని పేర్కొన్నారు. ఆ దిశగా ఆయా పోలిస్టేషన్ అధికారులకు తగు సూచనలు ఆదేశాలు ఇవ్వాలని చెప్పారు. తాను ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులుగా పనిచేసిన కాలంలో నిరంతరం ప్రజల పక్షాన న్యాయం పక్షాన నిలబడి తన వంతు కృషి చేశానని వివరించారు. అందుకు పోలీసు అధికారులు అందించిన సహాయ సహకారాలు కూడా మరువలేనని ఈ సందర్భంగా కమిషనర్ తో గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూడాలన్నారు.

-మిగతా 2 లో

## పెట్రోల్,డీజిల్
# ధరల పెంపు

మొదటి తరువాయి

దేశంలో ఇంధన ధరలు పెరుగుతాయంటూ ఇటీవల పెద్దఎత్తున ప్రచారం జరిగింది. అయితే, సరిపడా నిల్వలు ఉన్నాయంటూ కేంద్రం వాటిని ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతూ వచ్చింది. ఈ క్రమంలో ధరలు పెంచడం గమనార్హం. కాగా.. ఈ ప్రకటనలకు ముందే ఇంధన ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందనే వార్తలు దేశంలోని వాహనదారులను ఆందోళనకు గురిచేశాయి. దీంతో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరారు. ఈ క్రమంలో కొన్ని బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. సీఎన్‌జీ వాహనదారులకు కూడా గ్యాస్ కంపెనీలు షాకిచ్చాయి. కిలో సీఎన్‌జీని రూ.2 చొప్పున పెంచాయి. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ3.29, డీజిల్‌పై రూ.3.14, తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ఆయిల్ కంపెనీలు పెంచాయి. పెట్రోల్ ధరలు: ఢిల్లీలో రూ.97.77, కోల్‌కతాలో 108.74, ముంబయిలో 106.68 , చెన్నైలో 103.67 (?2.83)గా ఉండనున్నాయి. ఇక డీజిల్ ధరలు: ఢిల్లీలో 90.67, కోల్‌కతాలో 95.13, ముంబయి 93.14, చెన్నైలో 95.25గా ఉండనున్నాయి. దాంతో దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో వీటి ధరలు మారాయి. పశ్చిమాసియాలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలో ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాలని ఆయిలు కంపెనీలు నిర్ణయించాయి. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ మాసాల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ.3.29, డీజిల్‌పై రూ.3.14పై పెంచాయి. తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ధరలు పెంచాయి.

## ఎన్నికలు కాగానే పెట్రోల్ ధరలు పెంచారు

మొదటి తరువాయి

దేశ ప్రజలకు ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు పెట్రోల్ ధరలు పెంచి మరోసారి అన్యాయం చేసిందని వెల్లడించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ పెట్రోల్ ధరలు పెరగవని చాలాసార్లు అన్నారని తెలిపారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచిందని గుర్తు చేశారు.గతంలో యూపీఏ ప్రభుత్వం నయా పైసా పెంచక ముందే గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ అపహాస్యం చేసే విధంగా వ్యవహరిస్తుండే అని చెప్పారు. మూడు రోజుల క్రితం హైదరాబాద్ పర్యటనలో పెట్రోల్, డీజిల్ తక్కువ వాడండి బంగారం కొనవద్దు, నూనె తక్కువ వాడాలి అన్నప్పుడే నడ్డివిరుస్తారని అనుమానం వచ్చిందన్నారు. ఆరు నెలల స్టాక్ ఉందని చెప్పారు. యుద్ధం కారణం చూపుతున్నారని.. యుద్ధం ఈరోజు రాలేదు.. ఇప్పటి నుండో ఉందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలపై కాంగ్రెస్ పార్టీ అందరం కలిసి వ్యతిరేకిస్తున్నామని.. పెట్రోల్ ధరలపై బీజేపీ నేతలు స్పందించి ముక్కు నేలకు రాయాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## కేసీఆర్.. ఓ రోబో!

మొదటి తరువాయి

గొప్ప వ్యక్తి అని, ఆ పాత్రలో ఆయనతో ఎవరికీ ఎటువంటి సమస్యలు లేవని ప్రశంసించారు. అయితే, ఆయన ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాతే ప్రజలకు పూర్తిగా దూరమయ్యారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధినేతగా ఆయన ఎంత కఠినంగా ఉండేవారంటే, కన్నబిడ్డగా తనకే తన సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునే అవకాశం ఉండేది కాదని ఆమె పేర్కొన్నారు. సొంత కుటుంబ సభ్యులకే అందుబాటులో లేని వ్యక్తి, ఇక సామాన్య ప్రజల కష్టాలను ఎలా వింటారని ఆమె ప్రశ్నించారు. ఉద్యమ నాయకుడి నుంచి ఒక యంత్రంలాంటి ముఖ్యమంత్రిగా కేసీఆర్ మారిన తీరే ప్రస్తుత రాజకీయ పరిణామాలకు కారణమని కవిత పేర్కొన్నారు.

## ఆత్మహత్యలు కావు.. వ్యవస్థలు చేసిన హత్యలు

మొదటి తరువాయి

చేసుకున్నాడని పేర్కొన్నారు. అలాగే ఉనీజీలో కూడా నీట్ పరీక్ష రాసిన మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తుచేశారు. ఈ ఘటనలు కేవలం ఆత్మహత్యలు కావని, అవినీతి వ్యవస్థ చేసిన హత్యలని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పరీక్ష చేతిలో విద్యార్థులు ఓడిపోలేదు.. అవినీతి వ్యవస్థ చేతిలో బలయ్యారని అన్నారు. 2015 నుంచి 2026 వరకు దేశవ్యాప్తంగా 148 పరీక్షల కుంభకోణాలు వెలుగుచూశాయని ఆయన ఆరోపించారు. వాటిలో 87 పరీక్షలు రద్దయ్యాయని, దాదాపు 9 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభావితమైందని పేర్కొన్నారు. ఈ 148 కుంభకోణాల్లో కేవలం ఒక్కరికే శిక్ష పడిందని, సీబీఐ 17 కేసులు, ఈడీ 11 కేసులు నమోదు చేసినప్పటికీ ఎవరూ బాధ్యత వహించలేదని విమర్శించారు. ప్రత్యేకంగా నీట్, ఏఐపీఎంటీ మరియు ఇతర వైద్య ప్రవేశ పరీక్షల్లోనే 15 కుంభకోణాలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వ్యవహారాల్లో బాధ్యులైన అధికారులు, మంత్రులు రాజీనామా చేయకపోవడం అత్యంత సిగ్గుచేటని అన్నారు. కొందరిని తొలగించినట్లు చూపించి, తిరిగి ఉన్నత పదవుల్లో నియమిస్తున్నారని ఆరోపించారు. మోసానికి సహకరించే వారికి బహుమతులు లభిస్తుండగా, పరీక్షలు రాసే పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు అంటూ కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధాని మోడీని ఉద్దేశించి, మీలో జవాబుదారీతనం మేల్కొనడానికి ఇంకా ఎంతమంది హృతిక్‌లు కావాలని ప్రశ్నించారు. విద్యార్థుల బాధ తన బాధ అని, వారి భవిష్యత్తును దోచుకున్న వారు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఎంత కాలం పట్టినా సరే, ఎవరినీ వదిలిపెట్టం. ఈ యుద్ధాన్ని మనం కలిసి పోరాడదాం.. మనం గెలుస్తాం అంటూ ధైర్యాన్ని ఇచ్చారు.

## రూపాయి విలవిల

మొదటి తరువాయి

దేశీయ ఈక్విటీ మార్కెట్లలోకి విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు, ఎఫ్‌పీఐల ప్రవాహాలు తగ్గడంతో చెల్లింపుల బ్యాలెన్స్‌పై ఒత్తిడి పెంచుతున్నాయి. ఈ సంవత్సరం ఇప్పటి వరకు ఎఫ్‌పీఐలు దేశీయ మార్కెట్ల నుంచి 2 లక్షల కోట్లకు పైగా విలువైన ఈక్విటీలను విక్రయించారు. ప్రధానంగా చైనా, తైవాన్, దక్షిణ కొరియా మార్కెట్లకు ఈ పెట్టుబడులు తరలిపోతున్నాయి. ఈ కారణంగా కూడా రూపాయి మరింతగా బలహీనపడుతోంది. ముడి చమురు ధరలు పెరుగుతున్నందున ద్రవ్యోల్బణ ఆందోళనలు పెంచుతున్నాయి. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్‌లో రూపాయి ఇంట్రాడే ట్రేడింగ్‌లో 50 పైసలు పతనమై రికార్డు కనిష్టానికి 96.14 రూపాయలు పతనమైంది. చివరికి క్రితం రోజు ముగింపుతో పోల్చితే 22 పైసలు పతనమై 95.86 రూపాయల వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ చమురు ధర 100 డాలర్లకు పైగా కొనసాగితే రూపాయి మరింత పతనం అయ్యే అవకాశం ఉందని ఫారెక్స్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ముడి చమురు ధరల ప్రభావంతోనే భారత్ హోల్ సేల్ ద్రవ్యోల్బణం ఏప్రిల్ నెలకు 8.3 శాతంగా నమోదైంది. ముడి చమురు దిగుమతి చేసుకునే ప్రతి దేశంలోనూ ధరల పెరుగుదల ఎక్కువగానే ఉంటుందని వీరు చెబుతున్నారు. రూపాయి గమనం కూడా ముడి చమురు ధరలతో ముడిపడి ఉంది. బ్యారెల్ ముడి చమురు ధర 80-90 డాలర్ల మధ్య ఉంటే రూపాయికి భారీ ఉపశమనం లభిస్తుంది. చమురు ధర తగ్గితే దిగుమతుల బిల్లు తగ్గి, కరెంట్ అకౌంట్ ఒత్తిళ్లు తగ్గుతాయి. ఫలితంగా డిసెంబర్ నాటికి రూపాయి విలువ 93-94 మధ్య ఉండే అవకాశం ఉంది. ప్రతికూల అంచనాల ప్రకారం బ్యారెల్ చమురు ధర ప్రస్తుతం ఉన్నట్లుగానే 100 డాలర్ల వరకు ఉంటే రూపాయి మరింత ఒత్తిడికి గురవుతుంది. ఫలితంగా ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి డాలర్‌తో మారకపు విలువ 96-98 రూపాయలకు క్షీణించే అవకాశం ఉంది.

## పెట్రోల్ ధరల పెంపు..మోసపూరితం

మొదటి తరువాయి

చూపుతుందన్నారు. బెంగాల్, తమిళనాడులో ఎన్నికల చివరి దశకు ముందు పెట్రోల్, డీజిల్ ధరలు పెరగవని చెప్పి.. ఇప్పుడు పెంచడం ద్వారా ఓటర్లను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు తగ్గిన సమయంలో కేంద్రం ప్రజలకు ఎప్పుడైనా ఉపశమనం కల్పించిందా? అని ప్రశ్నించారు. "ఇప్పుడు రూ.3 పెంచి, ఇంకా ధరలు పెరిగే సంకేతాలు ఇస్తున్నారు. నిత్యావసర వస్తువుల ధరలపై అదనపు భారం మోపి పేదల, సామాన్య ప్రజల నడ్డి విరచడమే బీజేపీ అసలు స్వరూపం" అని విమర్శించారు. 12 ఏండ్లలో అంతర్జాతీయంగా చమురు ధరలు అత్యల్ప స్థాయికి చేరినా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ప్రయోజనం కల్పించలేదని చెప్పారు. ప్రజలను విభజించడం, వారి మధ్య చిచ్చు పెట్టడం బీజేపీ లక్ష్యమని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలు స్నేహపూర్వకంగా జీవించాలని రాహుల్ గాంధీ కోరుతున్నారని తెలిపారు. నీట్ పరీక్ష లీకేజీ ఘటన.. రద్దుతో దాదాపు 23 లక్షల విద్యార్థుల భవిష్యత్‌తో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆడుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి చదివిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# నీట్ రీఎగ్జామ్..

**-అదే నెల 14 నుంచి విద్యార్థులకు అడ్మిట్ కార్డులు**
**-గతంలో ఎగ్జామ్ రాసిన వారికి ఫీజు రిటర్న్**
**-ఉచితంగానే రీ ఎగ్జామ్‌కు అందరికీ ఎంట్రీ**
**-వచ్చే ఏడాది నుంచి ఆన్‌లైన్‌లోనే పరీక్ష**
**-ఎంట్రన్స్ పరీక్షల్లో సమూల మార్పులు**
**-విద్యార్థులకు భరోసా ఇచ్చిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర**




**న్యూఢిల్లీ,**

దేశవ్యాప్తంగా వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ యూజీ పరీక్ష విధానంలో కేంద్ర ప్రభుత్వం కీలక సంస్కరణలకు శ్రీకారం చుడుతోంది. వచ్చే ఏడాది నుంచి ఈ పరీక్షను పూర్తిగా కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో నిర్వహించనున్నట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. జాతీయ ప్రవేశ పరీక్షల వ్యవస్థలో ఇది ఒక ప్రధాన సంస్కరణగా నిలవనుంది. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... పేపర్ లీకేజీ కారణంగా రద్దు చేసిన నీట్ యూజీ 2026 పరీక్షను తిరిగి జూన్ 21న నిర్వహించనున్నట్లు ధృవీకరించారు. దీనికి సంబంధించిన అడ్మిట్ కార్డులను జూన్ 14 నాటికి జారీ చేస్తామని తెలిపారు. మే 3న పరీక్ష నిర్వహించగా, మే 7న "గెస్ పేపర్" గురించి ఆందోళనలు వ్యక్తమయ్యాయని, కొద్ది రోజుల్లోనే పేపర్ లీక్ అయినట్లు అధికారులు నిర్ధారించారని ఆయన వివరించారు.

**విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ పడకూడదని..**

"లీకేజీ వాస్తవమని తేలిన వెంటనే, విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ పడకూడదని నిర్ణయించుకుని మే 12న పరీక్షను రద్దు చేశాం" అని ప్రధాన్ పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో అక్రమాలను, అసాంఘిక శక్తులను ఏమాత్రం సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ పేపర్ లీకేజీ ఘటనపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ తో లోతైన విచారణ జరిపిస్తామని, దీని మూలాలను కనుగొనాలని ఏజెన్సీలను ఆదేశించినట్లు చెప్పారు. "కష్టపడి చదివే విద్యార్థులకు అన్యాయం జరగనివ్వం. విద్యార్థుల నమ్మకమే మాకు అత్యంత ముఖ్యం" అని ఆయన అన్నారు.

**ఇక.. 'జీరో-ఎర్రర్'**

గతంలో ఇలాంటి సంఘటనల నేపథ్యంలోనే రాధాకృష్ణన్ కమిటీని ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. ఆ కమిటీ సిఫార్సులను అమలు చేసినప్పటికీ, పరీక్షల నిర్వహణలో లోపం జరిగిందని అంగీకరించారు. సుప్రీంకోర్టు సిఫార్సు మేరకు ఏర్పాటైన ఎన్టీఏలో నిరంతర సంస్కరణలు జరుగుతున్నాయని, 'జీరో-ఎర్రర్' పరీక్షల నిర్వహణకు వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రద్దయిన పరీక్షకు హాజరైన అభ్యర్థులకు వారి పరీక్ష ఫీజును తిరిగి వాపసు ఇస్తామని, త్వరలో నిర్వహించే రీఎగ్జామ్ ను ఉచితంగా నిర్వహిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అభ్యర్థుల సౌలభ్యం కోసం పరీక్షకు వారం రోజుల ముందు తమకు నచ్చిన పరీక్షా నగరాన్ని ఎంచుకునేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, వీలైనంత వరకు రవాణా సౌకర్యాలు కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు.

# 2034 వరకు నేనే ముఖ్యమంత్రి

మొదటి తరువాయి

వ్యాఖ్యానించారు.. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తనకు చాలా చొరవ ఉందని పేర్కొన్నారు. తన గీత తాను దాటనని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ వేదికగా సీఎం మాట్లాడారు. టీడీపీలో పదేళ్లు పనిచేశానని.. సీఎం చంద్రబాబు ఇప్పటికి తనను గౌరవిస్తారని ప్రస్తావించారు. పార్టీని వదిలిపెట్టిన తర్వాత నాయకుల మధ్య మంచి సంబంధాలు ఉండటం చాలా అరుదని తెలిపారు.. పార్టీని వదిలిపెట్టే సమయంలో విజయవాడకు వెళ్లి చంద్రబాబుకు చెప్పి వచ్చానని గుర్తుచేశారు.. కాంగ్రెస్‌ను దేశంలో అధికారంలోకి తేవాలని రాహుల్ గాంధీకి లక్ష్యం ఉందని...కాని ప్రధాని కావాలన్న లక్ష్యం లేదని స్పష్ట చేశారు. వికారాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని పదవి తీసుకోవాలని తానే రాహుల్ గాంధీకి చెప్పి ఒప్పించానని ప్రస్తావించారు. ఇప్పుడు జనం స్విగ్గి పాలిటిక్స్ కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీనే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముందు ప్రకటించి తర్వాత ఇండియా కూటమిని ఒప్పిస్తామని తెలిపారు. ఇండియా కూటమి తరుపున ఒక పాలసీ డాక్యుమెంటును తీసుకువచ్చి ప్రజలను తీర్పు ఇవ్వమని కోరతామని అన్నారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తారని చెప్పుకొచ్చారు.. 2034 వరకు తాను తెలంగాణలోనే ఉంటానని.. ఈ ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. పదిశాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రినని చెప్పుకొచ్చారు. 2034 తర్వాత తాను ముఖ్యమంత్రిగా ఉండనని.. తర్వాత తరానికి అవకాశం ఇస్తానని తెలిపారు. దేశానికి కూడా సేవలందిస్తా అని.. తన అనుభవాన్ని దేశం కోసం పంచుతానని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసిన తర్వాత.. ఆయన ఏ బాధ్యతలు అప్పగించిన తీసుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ

మొదటి తరువాయి

నాడు హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు, హౌసింగ్ డిపార్ట్ మెంట్ అధికారులతో మంత్రిగారు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఖమ్మం ఇన్ ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రులు దాసరి అనసూయ సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పార్లమెంటు సభ్యులు వేం నరేందర్ రెడ్డి, పి.బలరాం నాయక్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరును విజయవంతంగా పూర్తి చేసి లక్షలాది పేద కుటుంబాల సొంత ఇంటి కలలను నెరవేర్చామని తెలిపారు. 3 లక్షలకు పైగా ఇండ్లను మంజూరు చేయగా, దాదాపు 2.90 లక్షల వరకు గ్రౌండింగ్ కాగా, ఇందులో ఇప్పటికే సుమారు 50 వేల గృహ ప్రవేశాలు కూడా జరిగాయని, అలాగే మరో రెండు లక్షలకు పైగా ఇండ్ల నిర్మాణం పనులు వివిధ దశల్లో ఉన్నాయని మరో రెండు నెలల్లో పూర్తి అవుతాయని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయగా, ఐటీడీఏ ప్రాంతాల్లోని నియోజకవర్గాలకు అదనంగా ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. వచ్చే నెల రెండో తేదీన ఆదిలాబాద్ జిల్లాలో రెండో విడత ఇండ్ల మంజూరు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ఇది ఇంతటితో ఆగిపోదని అర్హులైన ప్రతి లబ్దిదారునికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే వరకు మూడవ, నాలుగవ విడతలుగా ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇరవై వేల వరకు ప్రభుత్వం నుంచి సహాయం పొందిన వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ పైలట్ గ్రామాల్లో ఆరువందలకు పైగా చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇండ్లను నిర్మించిన వారి బిల్లులను క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. పేదవాడు తాను నివశిస్తున్న పూరి గుడిసె స్థానంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే, తమ ల్యాండ్ అంటూ ఫారెస్ట్ అధికారులు గానీ, సింగరేణి యాజమాన్యం కానీ అడ్డుపడొద్దని చెప్పారు. ఇండ్ల బేస్ మెంట్ కోసం చెరువులు, కుంటల నుంచి మట్టిని తరలిస్తే రెవెన్యూ పోలీసులు అడ్డు చెప్పకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నుంచి పేదల కోసం భూములను సేకరించి పట్టాలిచ్చారని, ఇందులో ఇంకా కొంత భూమి మిగిలే ఉందని దీనిని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, రెవెన్యూ విభాగానికి సంబంధించి క్షేత్ర స్థాయిలోని స్థితిగతులపై ప్రజాప్రతినిధుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడానికి, ఆయా నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను తక్షణం పరిష్కరించే చర్యలు తీసుకునే క్రమంలోనే సమావేశాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజా ప్రతినిధుల సూచనలకు అనుగుణంగా వచ్చే నెలలో ప్రారంభం కానున్న ఇందిరమ్మ ఇండ్ల 2 విడత కార్యక్రమంలో అవసరమైన మార్పులు చేర్పులు చేస్తామన్నారు.

# ముందుగానే నైరుతి రుతుపవనాలు

**-ఏపీ, తెలంగాణకు వర్ష సూచన**
**-ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు సాధారణం కంటే ముందుగానే**
**-మే 26న కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందంటున్న వాతావరణ శాఖ**
**-రుతుపవనాల ప్రభావంతో దక్షిణ భారతంలో ఉష్ణోగ్రతలు తగ్గి ఉక్కపోత తగ్గే అవకాశం**
**-ఏపీలో అల్పపీడనం ప్రభావంతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం**
**-గంటకు 30--40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ**
**-తెలంగాణలోనూ కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం**



**అమరావతి:**

భానుడి భగభగలతో అల్లాడుతున్న ప్రజలకు భారత వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు సాధారణ సమయం కంటే ముందే దేశాన్ని తాకే అవకాశం ఉంది అని వాతావరణ శాఖ పేర్కొంది. మే 26వ తేదీనే కేరళ తీరాన్ని రుతుపవనాలు తాకే అవకాశం ఉందని ఐఎండీ అధికారికంగా ప్రకటించింది. అంటే జూన్ 1న రావాల్సిన రుతుపవనాలు ఈ ఏడాది ఆరు రోజుల ముందే రావడం గమనార్హం. రుతుపవనాల రాకతో దక్షిణ భారత రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు తగ్గి, ఉక్కపోత నుంచి జనాలకు పెద్ద ఎత్తున ఉపశమనం లభించనుంది. అంతేకాదు ఖరీఫ్ పంటలు వేసే రైతులకు కాస్త ఉపశమనం లభించనుంది. ఇకపోతే నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతుంది. దీని ప్రభావంతో శనివారం తెలంగాణతో పాటు ఏపీలో ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**ఏపీలో నేడు వర్షాలు**

నైరుతి బంగాళాఖాతం-పశ్చిమ మధ్య బంగాళాఖాతం సమీపంలో అల్పపీడనం కొనసాగుతోంది. రాగల 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ, యానాంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది అని తెలిపింది. సముద్ర మట్టానికి 5.8 కిలో మీటర్ల ఎత్తులో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని విశాఖపట్నం వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ అల్పపీడనం ప్రభావంతో శనివారం ఏపీలో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

చచచ కొప్పెర్లపాడులో అత్యధికంగా 43.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

ఇకపోతే ఆంధ్రప్రదేశ్‌లో శుక్రవారం గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా ప్రకాశం జిల్లా కొప్పెర్లపాడులో 43.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆ తర్వాత ఎన్టీఆర్ జిల్లా తోటగూడెపాడులో 42.7 డిగ్రీలు, పల్నాడు జిల్లా గండిగనుమలలో 42.6 డిగ్రీలు, కర్నూలు జిల్లా నగరిడోనలో 42.2 డిగ్రీలు, కృష్ణా జిల్లా ఉయ్యూరులో 42.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

**తెలంగాణలో 4 జిల్లాల్లో మోస్తరు వర్షాలు**

తెలంగాణ రాష్ట్రంలో శనివారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది. అలాగే గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది అని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది.

**17 జిల్లాల్లో 41 పైగా డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు**

ఇకపోతే శనివారం తెలంగాణలో పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సైతం భారీగా నమోదయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. బంగాళాఖాతంలో తీవ్రమైన అల్పపీడనం కొనసాగుతున్నప్పటికీ పలు జిల్లాల్లో 41 కి పైగా డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఆదిలాబాద్, జగిత్యాల, జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, కరీంనగర్, కొమురంభీం, మహబూబ్ నగర్, మంచిర్యాల, మెదక్, నాగర్ కర్నూల్, నారాయణపేట్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి జిల్లాల్లో 41 నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

# శ్రమశక్తి అవార్డు గ్రహీత,దళిత నేత శ్రీఆకునూరి బాలంకూస్ గారికి, ఘన సన్మానం

మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

ప్రతిష్టాత్మకమైన శ్రమశక్తి అవార్డు అందుకున్న సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్జీ 3 ఉపాధ్యక్షులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ ఆకునూరి బాలంకూస్ గారిని ఘనంగా సన్మానించారు, శుక్రవారం సీనియర్ జర్నలిస్టు,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీబొంకూరి మధు గారి నివాసంలో శ్రమశక్తి అవార్డు గ్రహీత శ్రీ,ఆకునూరి బాలంకూస్ గారికి, స్వీట్స్ తినిపించి, శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందన తెలిపారు దశాబ్ద కాలంగా సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ లో



పని చేయడమే కాకుండా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం లో కీలకపాత్రను పోషించుతూ కార్మికులకు దళిత వర్గానికి అనేక సేవలు అందిస్తున్నారు, ఆయన సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల హైదరాబాదులోని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి డాక్టర్ జి, వివేక్ వెంకటస్వామి గారి చేతులమీదుగా శ్రమ శక్తి అవార్డును అందజేశారు , శ్రమశక్తి అవార్డుకు ఎంపిక చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక గనులశాఖ మంత్రి ,డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి కి సీనియర్ జర్నలిస్టు,, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు , రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు, ఈ,కార్యక్రమంలో బొంకూరి మధు గారితో పాటు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్య బొంకూరి పవన్ కుమార్ సాయి , తదితరులు పాల్గొన్నారు,

## గండీడ్ మండలంలోని రైతు వేదికలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం నిర్వహించి రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు





గండీడ్ మే 15 (సామాజిక తెలంగాణ)

భూషణ్ అసిస్టెంట్ చరణ్ తేజ్ మాట్లాడుతూ రైతులు ప్రతి సంవత్సరం పంట మార్పిడి విధానాన్ని పాటించాలని సూచించారు. మార్కెట్లో మంచి గిరాకీ ఉన్న సన్న రకాలైన ఆర్ ఎన్ ఆర్15048, హెచ్ ఎం టి1638 తో పాటు దొడ్డు గింజ రకాలైన ఎం టి యు 1010, కే ఎన్ ఎం 118 వరి విత్తనాలను సాగు చేయాలని వివరించారు. వరి పంటలో పెట్టుబడి తగ్గించి అధిక దిగుబడి సాధించే పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం, జీవన ఎరువుల వినియోగం, చౌడు భూముల యాజమాన్యం, రసాయన మందుల పిచికారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చీడపీడల నివారణ, సమతుల్య ఎరువుల వినియోగం, వాతావరణానుకూల వ్యవసాయ పద్ధతులపై రైతులకు సూచనలు చేశారు. రైతులు అడిగిన సందేహాలకు శాస్త్రీయ సమాధానాలు ఇస్తూ ఆధునిక సాగు విధానాలను వివరించారు. వ్యవసాయశాఖ ఏఓ జి రాధమ్మ మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతులు అనుసరిస్తే దిగుబడులు పెరిగి రైతులకు ఆర్థిక లాభం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో. శాస్త్రవేత్తలు, గండీడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనంత లక్ష్మారెడ్డి, పి ఎ సి ఎస్ గిరమోని లక్ష్మీనారాయణ, గండీడ్ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆర్ భగవంతు రెడ్డి, ఏఓ జి రాధమ్మ, ఏ ఈ ఓ లు, సమత, శివలీల, వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపిటిసిలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణన--2027లో ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా పాల్గొనాలి - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ బ్యూరో మే 15 (సామాజిక తెలంగాణ)

కుటుంబ వివరాల పేరుతో సైబర్ నేరగాళ్ల మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఎస్పి.. భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జనగణన--2027 కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజలకు పిలుపునిచ్చారు. జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు కీలక ఆధారమని, భవిష్యత్ సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాల ప్రణాళిక రూపకల్పనలో జనగణన గణాంకాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన సమగ్ర సమాచారం జనగణన ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్వయంగా జనగణన స్వీయ గణన ప్రక్రియలో పాల్గొని కుటుంబ వివరాలను నమోదు చేసుకున్నారు. ప్రజలు కూడా ఎన్యూమరేటర్లకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. ప్రభుత్వ అధికారులుగా గుర్తింపు కార్డులతో వచ్చే ఎన్యూమరేటర్లకు సరైన సమాచారాన్ని అందించి



జనగణన విజయవంతానికి తోడ్పడాలని కోరారు. ప్రజలు అందించే వ్యక్తిగత సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని, ఆ వివరాలను ఇతర ప్రయోజనాల కోసం వినియోగించడం జరగదని స్పష్టం చేశారు. ఎటువంటి సందేహాలు లేకుండా నిజమైన సమాచారాన్ని నమోదు చేయాలని కోరారు. తప్పుడు సమాచారం ఇవ్వడం వల్ల ప్రభుత్వ ప్రణాళికల అమలుపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని తెలిపారు.అలాగే జనగణన పేరుతో మోసాలకు పాల్పడే సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఇంటి వద్దకు వచ్చే అధికారిక ఎన్యూమరేటర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీఎం వివరాలు, ఓటీపీలు లేదా పాస్‌వర్డ్‌లు అడగరని తెలిపారు. అలాంటి వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు. ప్రజలు తమ ఇంటికి సంబంధించిన వసతులు, కుటుంబ సభ్యుల సంఖ్య, విద్య, ఉపాధి, తాగునీటి సదుపాయం, గృహ పరిస్థితులు వంటి సాధారణ సమాచారాన్ని మాత్రమే వెల్లడించాలని సూచించారు.జనగణన పేరుతో ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులు పంపుతూ వ్యక్తిగత సమాచారం లేదా బ్యాంక్ వివరాలు అడిగే మోసగాళ్లను నమ్మవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా మోసపూరిత కాల్స్ ఎదురైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు సమాచారం ఇవ్వాలని సూచించారు. జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని, సరైన సమాచారం అందించడం ద్వారా సమగ్ర గణాంకాలు సిద్ధమై దేశ అభివృద్ధికి దోహదపడుతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా సహకరించి జనగణన--2027ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎన్యూమరేటర్లు ఏం.డి ఉస్మాన్, మారోజు మల్లిక్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే వేముల వీరేశంసమీక్ష

నల్గొండ బ్యూరో మే 15 (సామాజిక తెలంగాణ)

నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని కేతేపల్లి, నకిరేకల్, కట్టంగూర్, నార్కట్‌పల్లి, చిట్యాల మండలాలకు సంబంధించిన విద్యుత్ శాఖ అధికారులతో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఐజు,ాణలు,ాజులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే ముఖ్య ఆదేశాలు:**

1. ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలి.
2. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.
3. ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేయాలి.
4. ఎండాకాలంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ప్రణాళికతో పనిచేయాలి.
5. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా అధికారులు



స్పందించాలని అన్నారు.

"రైతులకు, గృహ వినియోగదారులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలి. విద్యుత్ అంతరాయం వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకూడదు" అని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న విద్యుత్ స్తంభాలు, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, ఓవర్‌లోడ్ సమస్యలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకుని తక్షణ చర్యలకు ఆదేశించారు.

## గాలివాన బీభత్సం: 8వ కాలనీలో కూలిన అల్లనేరేడు చెట్టు సత్వరమే స్పందించిన 16వ డివిజన్ ఇంచార్జ్ గడ్డం తిరుపతి యాదవ్



మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

రామగుండం 16వ డివిజన్ పరిధిలోని 8వ కాలనీలో నిన్న రాత్రి వీచిన ఈదురు గాలులకు నెం2-2051 క్వార్టర్ వద్ద ఉన్న అల్లనేరేడు చెట్టు కూలి కాంపౌండ్ గోడ ధ్వంసమైంది.విషయం తెలుసుకున్న 16వ డివిజన్ ఇంచార్జ్ శ్రీ గడ్డం తిరుపతి యాదవ్ శుక్రవారం ఉదయమే ఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. వెంటనే సూపర్‌వైజర్ మహేందర్ ద్వారా మున్సిపల్ శాఖకు సమాచారం అందించి, కూలిన చెట్టును తొలగించే ఏర్పాట్లు చేయించారు. ఈ సందర్భంగా గడ్డం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం కాలనీల్లో ప్రమాదకరంగా ఉన్న చెట్లను గుర్తించి ముందస్తుగా తొలగించే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ ఘటనలో ధ్వంసమైన క్వార్టర్ కాంపౌండ్ గోడ పునర్నిర్మాణానికి నష్టపరిహారం అందించి సహకరించాలని సింగరేణి అధికారులను కోరారు. సత్వరమే స్పందించి చర్యలు చేపట్టిన డివిజన్ ఇంచార్జ్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు

## ఇందిర మహిళా శక్తి: లింగాపూర్‌లో డ్వాక్రా మహిళలకు చీరల పంపిణీ

**-మేరకు డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు 29వ డివిజన్ లింగాపూర్ లో చీరలు పంపిణీ చేసిన కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని**



మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మేయర్ మహంకాళి స్వామి గారి ఆదేశాలతో ఈరోజు 29వ డివిజన్లో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నామని ఇది ఒక మంచి కార్యక్రమం అని భవిష్యత్తులో 29వ డివిజన్ అభివృద్ధికి ఎమ్మెల్యే మరియు మేయర్ గారి సహకారంతో అధిక నిధులు తీసుకొస్తామని అలాగే భవిష్యత్తులో మహిళలకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తామని దీనికి ప్రజలందరూ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో నిమ్మరాజుల రవి, వార్డ్ ఆఫీసర్ సంపత్, బిల్ కలెక్టర్ సిద్ధ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు అర్సనపెల్లి శ్రీనివాస్, అడిచర్ల చంద్రమౌళి, ఎనగందుల సంతోష్, మహిళా సంఘాల ప్రతినిధులు గంగారపు వనజ, సిరిపురం భారతి, ఆశా వర్కర్ పెద్దపల్లి మంజుల అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## గాంధీజీ పదవ తరగతి మండల ప్రథమ, ద్వితీయ ర్యాంకర్లను అభినందించిన ఎమ్మెల్యే

**మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**



సామాజిక తెలంగాణ/ నాంపల్లి :-

పదవ తరగతి ఫలితాలలో నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియదుం స్కూల్ విద్యార్థులు 567 మార్కులతో కర్నాటి భువన మరియు వల్లపు శ్రీజ ఇద్దరు విద్యార్థులు మండల మొదటి ర్యాంకును, 562 మార్కులతో మారపాకుల జశ్విత మండల రెండవ ర్యాంకులను సాధించినందులకు గాను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గురువారం నాడు తన నివాసంలో ఘనంగా సన్మానించి అభినందించారు. గ్రామీణ ప్రాంతంలో విద్యనభ్యసిస్తూ ఇంత మంచి మార్కులు సాధించినందుకు గాను విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను అభినందించారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో చదువుతూ.. ఉన్నత లక్ష్యాల వైపు పయనిస్తూ... పుట్టిన గ్రామానికి, కన్న తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్ స్థాయిలో పాఠశాలను స్థాపించి, ప్రతి సంవత్సరం 100% ఫలితాలతో మండల మొదటి ర్యాంకులను సాధిస్తున్నందుకుగాను గాంధీజీ విద్యాసంస్థ యాజమాన్యం ను,ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, చండూరు మున్సిపల్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్లు సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, కందుల కృష్ణయ్య బుషిపాక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండలో ఐస్ తయారీ యూనిట్లపై ఆహార భద్రత అధికారుల ఆకస్మిక తనిఖీలు

నల్గొండ బ్యూరో మే 15 (సామాజిక తెలంగాణ)
నల్లగొండ జిల్లాలో వేసవి కాలంలో ఐస్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, జిల్లా ఆహార భద్రత అధికారి ఎన్. శివ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని ఐస్ తయారీ యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్లలో పరిశుభ్రత, శానిటరీ పరిస్థితులు, ఆహార భద్రత ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు. తనిఖీల్లో పలు యూనిట్లు ఎఫ్ఎస్-ఎస్ఏఐ చట్టం--2006 ప్రకారం అవసరమైన ఆహార లైసెన్స్ లేకుండానే కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఐస్‌ను నేరుగా ఆహార పదార్థంగా ఉపయోగించకపోయినా, చేపలు, పండ్లు, మాంసం వంటి ఆహార పదార్థాలతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం ఉండేందున ఆహార భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు చెప్పారు. అలాగే "బాహ్య వినియోగం కోసం మాత్రమే" అనే బోర్డులు ప్రదర్శించకపోవడం, ఆర్వో ప్లాంట్లలో యూవీ ట్రీట్‌మెంట్ వ్యవస్థ లేకపోవడం, ఆర్వో నీటి నిర్వహణ రిజిస్టర్లు, ఐస్ సరఫరా వివరాలు, ఉత్పత్తి రికార్డులు నిర్వహించకపోవడం గుర్తించారు. నీటి నాణ్యత పరీక్ష నివేదికలు, మైక్రోబయోలాజికల్ టెస్ట్ రిపోర్టులు కూడా చూపించలేకపోయినట్లు తెలిపారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ చట్టం--2006



ప్రకారం నిర్దిష్ట కాల వ్యవధిలో మైక్రోబయోలాజికల్ పరీక్షలు నిర్వహించడం తప్పనిసరి అని అధికారులు సూచించారు. ఐస్ బార్‌ల లోడింగ్ ప్రాంతాల్లో ఎలివేటెడ్ ప్లాట్ ఫారమ్‌లు లేకపోవడం వల్ల కలుషితమయ్యే అవకాశం ఉందని అధికారులు సూచించారు. యూనిట్ నిర్వాహకులకు పరిశుభ్రత ప్రమాణాలు పాటించడం, నిబంధనల ప్రకారం లైసెన్సులు పొందడం, అవసరమైన రికార్డులు నిర్వహించడం పై ఆహార భద్రత అధికారి అవగాహన కల్పించారు. భవిష్యత్తులో నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇదే సందర్భంగా ప్రకాశం బజార్‌లోని సఫా చికెన్ సెంటర్ నుండి ఈచూరి గార్డెన్ ఫంక్షన్ హాల్‌కు ఎలాంటి పత్రాలు లేకుండా ఆటోలో తరలిస్తున్న సుమారు 200 కిలోల చికెన్‌ను అధికారులు అడ్డుకుని తనిఖీ చేశారు. అనంతరం అది ఫంక్షన్ హాల్‌కు తరలిస్తున్నట్లు నిర్ధారణ కావడంతో నిర్వాహకులకు అవగాహన కల్పించి వదిలివేశారు. ఇకముందు ఫుడ్ లైసెన్స్ మరియు సంబంధిత పత్రాలతోనే మాంసం రవాణా చేయాలని సూచించారు

## గోదావరిఖనిక్రికెట్ క్యాంపులో పిల్లలకు

**-పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పెండ్యాల మహేష్ కుమారుడు ఆదర్శ్ కుమార్తె ఆదర్శ పుట్టినరోజును పురస్కరించుకొనిపండ్ల పంపిణీ**



మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మరియు కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖని సింగరేణి గ్రౌండ్ లో నిర్వహిస్తున్న సమ్మర్ ఫ్రీ క్రికెట్ కోచింగ్ క్యాంపులో ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పెండ్యాల మహేష్ గారి కుమారుడు ఆదర్శ్ పెండ్యాల కుమార్తె ఆదర్శ పెండ్యాల పుట్టినరోజు సందర్భంగా క్యాంపులో క్రికెట్ నేర్చుకుంటున్న పిల్లలకి పండ్ల పంపిణీ చేయడం జరిగింది అనంతరం చిన్న వయసులోనే ఆటల పట్ల ఆసక్తి కలిగే విధంగా నిర్వాహకులు చాలా చక్కగా ఫ్రీ కోచింగ్ ఇవ్వడం సంతోషదాయకమని ఈ సందర్భంగా క్యాంప్ ఇంచార్జ్ కిరణ్ యాదవ్ కి ప్రముఖ కోచ్ సుదేశ్ కి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పెండ్యాల మహేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో సమ్మర్ ఫ్రీ క్రికెట్ కోచింగ్ క్యాంప్ నిర్వాహకులు కిరణ్ యాదవ్ కోచ్ సుదేశ్ మరొక కోచ్ శేఖర్ అంజి మరియు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పెండ్యాల మహేష్ రిపోర్టర్ బిక్షపతి తో పాటు అధిక సంఖ్యలో క్రికెట్ నేర్చుకుంటున్న విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## -నకిరేకల్ పట్టణం- సబ్ స్టేషన్‌లో నిర్వహించిన INTUC 327 జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం పాల్గొని జెండాను ఆవిష్కరించారు-






నల్గొండ బ్యూరో మే 15 (సామాజిక తెలంగాణ)
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కార్మిక పక్షపాతే" అని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం "కార్మికుల పని గంటలను 8 గంటల నుంచి 12 గంటలకు పెంచే విధానాలు తీసుకొస్తోంది. గత 12 సంవత్సరాలుగా రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు నూనె వాడొద్దు, బంగారం కొనొద్దని చెప్పడం విచారకరం" అన్నారు.

"కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదు కానీ అప్పుల పాలు చేశారు. మన ప్రజా ప్రభుత్వం సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది" అని తెలిపారు.

**ప్రభుత్వ పథకాలు:**
'ప్రస్తుతం మన ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది" అని వివరించారు.

**నకిరేకల్ అభివృద్ధి:**
"నకిరేకల్ నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నాం.సాగునీటి పారుదల,విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్నాం" అని ఎమ్మెల్యే వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో ×చీఖజ నాయకులు, విద్యుత్ శాఖ ఉద్యోగులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సింగరేణి డిపెండెంట్ల హక్కుల సాధన కోసం ఐక్య గర్జన




మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్
సింగరేణి మారుపేర్ల సమస్య పరిష్కారం, మెడికల్ బోర్డు పునఃప్రారంభం, విజిలెన్స్ పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ఈ నెల 17వ తేదీన గోదావరిఖని ప్రాంతంలో ఐక్య వేదిక కార్యాచరణ సమావేశం నిర్వహించబడుతుంది కావున 11 ఏరియా కోల్‌బెల్ట్ ప్రాంతానికి చెందిన అన్ని బాధితులు, డిపెండెంట్లు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. మన హక్కులు మనం పోరాడితేనే సాధించగలం. ప్రత్యేక తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికుల పోరాటం ఎంత కీలకమో చరిత్ర చెబుతోంది. అదే స్ఫూర్తితో నేడు మన ఉద్యోగాలు, మన భవిష్యత్తు కోసం మరోసారి ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలి. అన్ని యూనియన్ సంఘాలు, ప్రాంతీయ మరియు జాతీయ రాజకీయ పార్టీలు, ప్రెస్ మీడియా, ప్రింట్ మీడియా సోదరులు ఈ సమావేశానికి హాజరై బాధితుల సమస్యలను ప్రభుత్వానికి వినిపించాలని కోరుతున్నాము. బాధితులారా... ఇంట్లో కూర్చోకుండా బయటకు రండి!ల మన హక్కుల కోసం ఐక్యంగా గర్జిద్దాం 17వ తేదీ గోదావరిఖని సభను విజయవంతం చేద్దాం!

## హలో మాదిగ చలో పెద్దపల్లి. రండి కదలి రండి

**-మాదిగల ఐక్యత ఆత్మగౌరవం' స్వాబిమానానికి ప్రతీక గా.**
**మోత్కుపల్లి నరసింహులు గారి ఆధ్వర్యంలో.**
**- మే 17 తారీకు రోజున ఆదివారం జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.**
**-వాసంపెల్లి శ్రీను ( వాసు)**




మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్
మే 17 తారీకు ఆదివారం రోజున మాదిగల ఆత్మగౌరవం స్వాబీమానానికి ప్రతీక గా "చలో పెద్దపెల్లి ""కార్యక్రమాన్ని మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నరసింహులు గారి ఆధ్వర్యంలో వాసంపల్లి శ్రీను వాసు గారి నేతృత్వంలో నిర్వహించే సభను మాదిగ జాతి ముద్దుబిడ్డలు కార్మికులు యువకులు విద్యార్థులు మహిళా సోదరిమణులు ప్రొఫెసర్లు మేధావులు ఉద్యోగస్తులు లాయర్లు డాక్టర్లు అందరూ ఒక్క తాటిగా పెద్దపెల్లి కి చేరుకుందాం స్థలం వీ దీ గార్డెన్ కమాన్ దగ్గర పెద్దపెల్లి సమయం సాయంత్రం 4 గంటలకు మాదిగలు కేవలం ఓట్లకు మాత్రమే పరిమితం అనుకునే రాజకీయ పార్టీల తగిన బుద్ధి చెబుదాం రాబోవు రోజుల్లో మాదిగల జనాభా అధికంగా ఉన్నందున మాదిగలకే వివిధ పార్టీలు పార్టీలో టికెట్లు కేటాయించాలని ఈ ఉద్యమం మన అస్తిత్వానికి మన స్వాభిమానానికి ప్రతీక మన ఐక్యతే మన శక్తి మనగలమే మన భవిష్యత్తు జై మాదిగ మహాశక్తి జై జై మాదిగ మహాశక్తి హలో మాదిగ సోదరీ సోదరీమణులారా నేను వెళుతున్నాను మీరు తప్పకుండా దండగ కదలిరండి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.

# వేసవి సెలవుల్లో నూతన ఒరవడి కి శ్రీకారం చుట్టిన సర్పంచ్

**-గ్రామస్తుల సహకారం తో గ్రామీణ విద్యార్థుల కోసం స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ఏర్పాటు**



శాలిగౌరారం, మే 15, (సామాజిక తెలంగాణ):-
కన్న ఊరు బాగుకోసం పలు కార్యక్రమాలు చేస్తూ ఔరా అనిపిస్తున్నారు నల్గొండ జిల్లా శాలిగౌరారం మండల పరిధిలోని ఇటుకుల పహాడ్ సర్పంచ్ ఇంద్రకంటి సుమలత-శ్రీనివాస్.ఆంగ్ల మాధ్యమంలో గ్రామీణ విద్యార్థులు వెనుకబడడం చూసి తానే స్వయం గా రంగం లోకి దిగారు.పాఠశాలలో బోధన తెలుగు లో ఉండటం వలన విద్యార్థిని,విద్యార్థులు ఆంగ్లభాషలో మాట్లాడటం లో రాయటంలో,చదవడంలో వెనుకబడడం గమనించిన సర్పంచ్ ఇంద్ర కంటి సుమలత -శ్రీనివాస్ విద్యార్థుల కు ఇంగ్లీష్ ను ఏ విధంగానైనా నేర్పించాలనే ఉద్దేశంతో స్థానిక పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ఏర్పాటు చేయాలని దృఢ సంకల్పంతో తన పాలకమండలి తో చర్చించి ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు.ఇద్దరు ప్రైవేట్ టీచర్లకు జీతాలు ఇచ్చి నియమించి వేసవి సెలవులు ప్రారంభం నుంచే స్పోకెన్ ఇంగ్లీష్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీచర్లకు వేతనం ఇచ్చేందుకు మొదటగా సర్పంచ్ 5 వేల రూపాయలు విరాళం ప్రకటించగా, మిగతా 60 వేల రూపాయల ను ఇచ్చేందుకు గ్రామస్తులు ,ఉద్యోగు లు,ముందుకు వచ్చారు.ఏప్రిల్ నెలలో ప్రారంభమైన స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు వేసవి సెలవుల నుండి నిర్విర్వామంగా కొనసాగుతున్నవి.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు



కోసం,ఆంగ్లభాషలో పట్టు సాధించి ఉన్నత చదువులు చదివే విదంగా జిల్లాలోని ఏ ప్రభుత్వ పాఠశాలలో లేని విదంగా స్థానిక పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ఏర్పాటు చేసుకోవడం చాలా ఆనందదాయకమని అన్నారు.దీనికి సహకరించిన గ్రామపంచాయతీ పాలక మండలి,గ్రామ ఉద్యోగస్తులు వ్యాపారస్తులు,గ్రామ పెద్దల కు సర్పంచ్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# అక్రమ గంజాయిని రవాణా చేస్తున్న ఐదుగురు నిందితులని అరెస్ట్ చేసిన నల్లగొండ జిల్లా పోలీస్

**నల్గొండ బ్యూరో మే 15 (సామాజిక తెలంగాణ)**
ఐదుగురు గంజాయి నిందితుల అరెస్ట్
వీరి వద్ద నుండి సుమారు రూ.లక్ష రూపాయల విలువ గల 2.2 కేజి. ల గంజాయి, 2 కత్తులు, 3-సెల్ ఫోన్ లు మరియు 1 -బైక్ స్వాధీనం

**నిందితుల వివరాలు.**

1)A-1: బొడ్డు చందు, తండ్రి సతీష్, వయసు 19 సంవత్సరాలు, కులం ముదిరాజ్, వృత్తి కూలీ, నివాసం జి. యాదవెల్లి గ్రామం, కనగల్ మండలం,

2) A-2: కానుగు సాయిరామ్, తండ్రి వెంకటేశం, వయసు 24 సంవత్సరాలు, కులం ముదిరాజ్, వృత్తి,: వ్యవసాయం, నివాసం యాదవెల్లి గ్రామం, కనగల్ మండలం,

3)A-3: జిల్లా చందు, తండ్రి శంకర్, వయసు 23 సంవత్సరాలు, కులం ముదిరాజ్, వృత్తి బైక్ మెకానిక్, నివాసం యాదవెల్లి గ్రామం, కనగల్ మండలం,

4) A -4: చాడ క్రాంతికుమార్, తండ్రి శ్రీను, వయసు 23 సంవత్సరాలు, కులం ముదిరాజ్, వృత్తి కూలీ, నివాసం: పొనుగోడు గ్రామం, కనగల్ మండలం,

5) A-5: బొమ్మరగోని అంజి అలియాస్ నిరంజన్ తండ్రి వెంకటేశం, వయసు 19 సంవత్సరాలు, కులం ముదిరాజ్, వృత్తి : విద్యార్థి, నివాసం జి. యాదవెల్లి గ్రామం, కనగల్ మండలం

**కేసు వివరాలు:**

క్రైమ్ నం: 86/2026 U/S 8 (c) r/w 20 (b)(ii)(B), 29 of Narcotics Drugs & Psychotropic Substances Act-1985 and 25 Arms Act, 1959 కనగల్ పోలీసు స్టేషన్. తెలంగాణ



ప్రభుత్వం తెలంగాణ లో డ్రగ్స్ నిర్మూలన నిమిత్తం, ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తు, తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడానికి ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో బాగంగా నల్లగొండ జిల్లాలో గౌరవ ఎస్పి శ్రీ శరత్ చంద్ర పవార్, IPS నల్లగొండ జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడం కొరకు మిషన్ పరివర్తన్ ను తీసుకు రావడం జరిగినది, ఇందులో బాగంగా ఋూ, శివరాం రెడ్డి, నల్గొండ ఆధ్వర్యంలో, చండుర్ సిఐ పర్యవేక్షణ లో తేదీ: 14.05.2026 రోజు న సాయంత్రం 15.30 గం. లకు జి.ఎల్ గార్డెన్ వెనుక వైపు వేప చెట్టు కింద ఐదుగురు వ్యక్తులు గంజాయి పంచుకుంటునరన్న నమ్మదగిన సమాచారం మేరకు, కనగల్ యస్.ఐ కే.రాజీవ్ రెడ్డి మరియు వారి సిబ్బంది తో యుక్తముగా జి.ఎల్ గార్డెన్ దగ్గరలో వేప చెట్టు వద్ద ఐదుగురు వ్యక్తులు ఒక మోటార్ సైకల్ తో యుండి గంజాయి పంపిణీ చేయుచుండగా , యస్. ఐ తన సిబ్బందితో యుక్తంగా పట్టుబడి చేసి, విచారణ చేయగా! వారు తమ పేర్లు 1 బొడ్డు చందు, తండ్రి సతీష్, 2 కానుగు సాయిరామ్, తండ్రి వెంకటేశం, 3 జిల్లా చందు, తండ్రి శంకర్, 4 చాడ క్రాంతికుమార్, తండ్రి శ్రీను, 5 బొమ్మరగోని అంజి అలియాస్ నిరంజన్ తండ్రి వెంకటేశం ల నుండి



2.2 కేజిల గంజాయిని, (3) సెల్ ఫోన్ లు, మరియు గంజాయి తీసుకపోవటానికి ఉపయోగించిన bike bearing No TS-05-FC-3372 NS200 లను స్వాదిన పరుచుకున్నారు. పై వ్యక్తులు ఒక మూడు నెలల నుండి ఇట్టి గంజాయి వ్యాపారం చేస్తున్నామని, ఇట్టి ధూల్ పేట్, హైదరాబాద్ లోని మన్నీ అనే మహిళ నుండి కొనుగోలు చేసి వాడుకుంటున్నారు. మిషన్ పరివర్తన లో బాగంగా, నల్గొండ SP , జిల్లా సమాచార నిమిత్తము, జిల్లా పోలీసు కార్యాలయము నంధు, GANJA POLICE CONTROLE ROOM ను ఏర్పాటు చేయడం జరిగినధి, ధీని లో బాగంగా ఫోన్ నం. 8712670266 ను అంధుబాటులోకి తేవడం జరిగినది, జిల్లా ప్రజలు ఎవరైనా ఇట్టి నెంబర్ కు ఫోన్ చేసి గంజాయి కి సంబంధించిన సమాచారం ఇవ్వవచ్చును, వారి వివరాలు గోప్యంగా ఉంచబడును. ఇట్టి గంజాయి కేసును చండూర్ సి.ఐ.టి.రాము పర్యవేక్షణలో బాగంగా చేధించిన కనగల్ యస్.ఐ., కే.రాజీవ్ Reddy, వారి సిబ్బంది రమేశ్, సురేష్, విజయ శేకర్, రవీందర్ రెడ్డి, వెంకన్న, వీరయ్య, వెంకట్ రెడ్డి, గోపి లను . నల్లగొండ డియస్పి కె.శివరాం రెడ్డి అభినందించారు.

# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ

**- ప్రతి రోజు సాయంత్రం వాహన తనిఖీలు నిర్వహించాలి**
**- గ్రామాల్లో నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలి**
**-అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా**
**- పాపన్నపేట పీఎస్‌ను తనిఖీ చేసిన ఎస్పీ**

**పాపన్నపేట, సామాజిక తెలంగాణ, మే:15**
మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి శ్రీనివాసరావు, శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, రిసెప్షన్ , లాకప్, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి వారి విధులకు సంబంధించిన సూచనలు చేశారు. పెండింగ్ కేసుల స్థితి, సీసీ కెమెరాల పనితీరు, తదితర అంశాలను సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. కేసుల దర్యాప్తులో వేగం పెంచి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, బాధితుల



సమస్యలను ఓర్పుతో విని వెంటనే స్పందించాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెరిగేలా సేవాభావంతో విధులు నిర్వహించాలని సిబ్బందికి తెలిపారు.గ్రామాల్లో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, రాత్రి వేళల్లో పహారా నిర్వహణను కట్టుదిట్టం చేయాలని సూచించారు. ప్రజల్లో భద్రతాభావం పెరిగేలా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలని, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు, ఫేక్ వార్తలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తనిఖీలో డీసీఆర్బి ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపు సరికాదు

**-మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్**

**ఖమ్మం (ప్రతినిధి బ్యూరో మే 16) (సామాజిక తెలంగాణ న్యూస్) :**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కసారిగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ప్రజలపై మరింత ఆర్థిక భారం మోపినట్లేనని మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా పేద, సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న తరుణంలో తగ్గించాల్సిన ఇంధన ధరలను పెంచడం ప్రభుత్వాల అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు.
దేశమంతటా ఒకే పన్ను విధానం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్, గ్యాస్‌ను ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. ఈ ఇంధనాలను జీఎస్టీ పరిధిలోకి



తీసుకువస్తే వాటి ధరలు గణనీయంగా తగ్గి సామాన్య ప్రజలకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాంటి నిర్ణయాలు తీసుకోకుండా ప్రస్తుతం ఉన్న ధరలను మరింత పెంచడం ప్రజలను ఇబ్బందులకు గురిచేయడమేనన్నారు.
"మూలిగే నక్క మీద తాటి పండు పడ్డ చందంగా" ఇప్పటికే నిత్యావసర ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ఇంధన ధరల భారం మోయలేనిదిగా మారిందన్నారు. ధరలు పెంచాలనుకున్నప్పుడు ప్రభుత్వాలు తమ వాటాలో కోత విధించుకోవాల్సిందిపోయి ప్రజలపై భారం మోపడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలని సూచించారు. ఇటీవల దేశవ్యాప్తంగా ఏర్పడిన ఇంధన కొరత పరిస్థితులు కూడా ధరల పెంపు కోసమేనా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని అన్నారు. ప్రస్తుతం ప్రజల ఆర్థిక పరిస్థితి "ఎక్కడ వేసిన గొంగడి అక్కడే" అన్నట్లుగా ఉందని, ఈ పరిస్థితుల్లో పెట్రోల్, డీజిల్ ధరల పెంపు పేద సామాన్య మధ్య తరగతి ప్రజలకు రైతుల కు మరింత మోయలేని భారమవుతుందన్నారు.కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని పాలకులను డిమాండ్ చేశారు

# బడిబాట కార్యక్రమాన్ని వాయిదా వేయాలి: టీఎస్ యుటీఎఫ్ డిమాండ్



**గండీడ్ మే 15 (సామాజిక తెలంగాణ)**
మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత పరిస్థితుల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం సరికాదని, దానిని వాయిదా వేసి జూన్ 12 నుంచి ప్రారంభించాలని. టీఎస్ యు టిఎఫ్ గండీడ్ మండల అధ్యక్షుడు గంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పగిద్యాల బోరు కృష్ణయ్య కోరారు.ప్రస్తుతం ఉపాధ్యాయులు తీవ్ర ఎండల్లో జనగణన (సెన్సస్) విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో, అదే సమయంలో బడిబాట కార్యక్రమాన్ని అమలు చేయడం ఇబ్బందికరమని వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయులపై అదనపు భారం పడుతుందని, ప్రభుత్వం పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని. కార్యక్రమాన్ని వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఉపాధ్యాయుల ఓట్లతో ఎన్నికైన ఎమ్మెల్సీలు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించకపోవడం విచారకరమని విమర్శించారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

# మహమ్మదాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడి గా కే ఎమ్ నారాయణ



**గండీడ్, మే 14 (సామాజిక తెలంగాణ)**
మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి గా కే ఎం నారాయణ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి సహకారంతో పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుంటానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు

# శ్రీనివాస సమాజ సేవా సమితి సేవలు అభినందనీయం ఎమ్మెల్యే తలసాని



**మే 15 బికే గుడా (సామాజిక తెలంగాణ)**
శ్రీనివాస సమాజ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం సనత్ నగర్ లోని బి కె గూడ పార్క్ వద్ద శ్రీనివాస సమాజ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవి కాలంలో పేదలకు ఉచితంగా భోజనం వడ్డిస్తూ ఆకలి తీర్చడం, చాలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తున్నారని ప్రశంసించారు. అంతేకాకుండా మదర్స్ డే ను పురస్కరించుకుని పేద మహిళలకు చీరలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇవే కాకుండా ఉచిత వైద్య శిబిరాలను కూడా నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ పార్థసారధి, ఇతర సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, హన్మంతరావు, కౌన్సిల్ అధ్యక్షులు భరత్ ప్రసాద్ దుబే, మాణిక్ రావు పాటిల్, రాంమూర్తి, కృష్ణారెడ్డి, విఠల్ రెడ్డి, నాయకులు అశోక్ యాదవ్, కూతురు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## మధురైలో పల్లి స్వామి జయశంకర్ నివాసాన్ని సందర్శించిన మద్దిశెట్టి




**సామాజిక తెలంగాణ మే 15 మదురై**
మధురై ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి ఎన్సీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్ అయిన మద్దిశెట్టి సామేలు. తమిళనాడు రాష్ట్రంలోని మధురై జిల్లాలో పల్లి స్వామి జయశంకర్ నివాసాన్ని మర్యాదపూర్వకంగా సందర్శించారు. ఈ సందర్భంగా తమిళనాడులో పార్టీ బలోపేతం, యువత భాగస్వామ్యం మరియు రానున్న కార్యక్రమాలపై ముఖ్యంగా చర్చించడం జరిగింది.
పల్లి స్వామి జయశంకర్ మద్దిశెట్టి సామేలు కి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.

## లారీ ఢీకొని వృద్ధుడు అక్కడికక్కడే మృతి



**జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి**
ఇబ్రహీంపట్నం మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం. .మేడిపల్లి గ్రామానికి చెందిన కోట రాజన్న(78) నివాసం ఎన్ హెచ్ 63 హైవే పక్కనే ఉంటుంది. ప్రతిరోజూ ఉదయం రోడ్డు దాటి అవతలి వైపు ఉన్న బోరు వద్దకు వెళ్లి మొహం కడుక్కునే అలవాటు ఉన్న రాజన్న,ఈరోజు ఉదయం 5:30 గంటల ప్రాంతంలో పని ముగించుకుని తిరిగి వస్తుండగా మెట్‌పల్లి నుండి ఆర్మూర్ వైపు వెళ్తున్న మామిడిపండ్ల లోడు లారీ(ఎ= 61 జ 4844) అతివేగంగా వచ్చి ఆయనను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన రాజన్న అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. హర్యానాకు చెందిన లారీ డ్రైవర్ రామ్ నివాస్ అజాగ్రత్తగా నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. మృతుడి కుమారుడు కోట రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై జి నవీన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ గొడ్ల ప్రభాకర్

**-కార్యక్రమంలో పాల్గొన్న పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు...**

**-ఘనంగా జరిగిన రాధిక ప్రమోద్ కుమార్ ల వివాహ రిసెప్షన్ వేడుక...**




**తల్లాడ మే 15,సామాజిక తెలంగాణ న్యూస్...**
తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు బొల్లెపోగు కృష్ణ,గోపమ్మ దంపతుల ఏకైక కుమార్తె వధువు చిరంజీవి బొల్లెపోగు రాధిక వివాహం వైరా మండలం గొల్లెన్ పహాడ్ వాస్తవ్యులు శనగ జయరాజు,రమణ దంపతులు ఏకైక కుమారుడు వరుడు చిరంజీవి ప్రమోద్ కుమార్ తో గొల్లెన్ పహాడ్ ఆర్.సి.యం చర్చ్ నందు పాస్టర్ బ్రదర్ స్టీఫెన్ పాల్ చే పరిశుద్ధ వివాహం జరిగినది. శుక్రవారం ఉదయం వధువు స్వగృహం అన్నారుగూడెంలో వివాహ రిసెప్షన్ వేడుక వైభవంగా జరిగింది. ఈ రిసెప్షన్ వేడుకకు అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, పిల్లాపాపలతో ఉన్నతమైన స్థితిలో జీవించాలని. ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్, నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,ఆ పార్టీ సీనియర్ నాయకులు ఇస్నపల్లి గురవయ్య, యువజన నాయకులు కందుల నారాయణ,ఇస్న పల్లి శ్రీనివాసరావు,నగేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజలను మరోసారి మోసం చేసిన బిజెపి

**- సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు ధ్వజం**



**సామాజిక తెలంగాణ నేరేడుచర్ల సూర్యాపేట జిల్లా మే, 15**
పెట్రోలు డీజీలు గ్యాస్ ధరలను పెంచి కేంద్రం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలను మరోసారి మోసం చేసిందని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు శుక్రవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ.... నిరుపేదల పొట్ట గొట్టి కార్పొరేట్ సంస్థలకు ప్రజాధనాన్ని పంచుతున్న మోడీ నిజస్వరూపాన్ని దేశ ప్రజలందరూ నిశితంగా గమనించాలని ఇటీవల జరిగినఐదు రాష్ట్రాల ఉప ఎన్నికల ప్రచారంలో పెట్రోలియం ఉత్పత్తులు ధరలు పెంచబోమని పదే పదే ప్రకటించిన మోడీ షా ద్వయం ఎన్నికలయ్యాక వారి విశ్వరూపాన్ని ప్రదర్శిస్తున్నారని ఇటీవలనే కమర్షియల్ సిలండర్ ధర వక్కింటికి వెయ్యి రూపాయలు అమాంతం పెంచారని, ఈ రోజున పెట్రోల్ డీజిల్ ధరలు పెంచారని రానున్న కొద్ది రోజులలో డొమెస్టిక్ సిలిండర్ ధర కూడా పెంచేందుకు రంగం సిద్ధం చేస్తున్నారని గల్ఫ్ కంట్రీస్ లో జరుగుతున్న యుద్ధాన్ని అడ్డం పెట్టుకొని ఈ విధంగా దరలు పెంచుతున్నారని పరిపాలించడం చేతకాక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని 2008వ సంవత్సరంలో ప్రపంచంలో తీవ్రమైన ఆర్థిక సంక్షోభం ఏర్పడి అల్లాడిపోతున్న సందర్భంలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ భారతదేశ యొక్క గ్రోత్ రేటు 7.9 గా ఉంచారని కానీ నేటి ప్రభుత్వ నేతలు కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వ సొమ్ము ధారాధత్తం చేయడం ద్వారా నిరుపేదలు తీవ్ర అవస్థ పడుతున్నారని 16 మంది ప్రధాన మంత్రులు ఈ దేశంలో గతంలో పనిచేశారని కానీ ఆనాటికి 76 లక్షల కోట్ల రూపాయలు మాత్రమే దేశానికి అప్పు ఉండేదని కానీ నేడు బిజెపి ప్రభుత్వంలో రెండు లక్షలముప్పై నాలుగు వేల కోట్ల అప్పు గా పెరిగిందని ఈ అప్పుల డబ్బుతో ప్రజలకు ఉచిత విద్య ఉచిత వైద్యం నిత్య జీవితావసరవస్తువులు సబ్సిడీపై ఇవ్వ లేదని పైగా యూపీఏ ప్రభుత్వంలో సిలిండర్ పై ఇచ్చిన సబ్సిడీ నేటి బిజెపి ప్రభుత్వం ఎత్తివేసిందని ఆయన అన్నారు నీరవ్ మోడీకి 14 వేల కోట్లు విజయ్ మాల్యాకు 9000 కోట్లు గౌతమ్ అదానికి లక్ష ముప్పై వేల కోట్ల రుణమాఫీ చేశారని అందుకే దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నదని ఆయన అన్నారు త్వరలో విద్యుత్ స్మార్ట్ కరెంటు మీటర్లు ఏర్పాటు చేసే ప్రక్రియను ప్రారంభించారని ఈ మీటర్లలో సెల్ ఫోన్ మాదిరిగా ముందుగానే రీఛార్జి చేసుకోవాలని ఇదొక స్మార్ట్ దోపిడీ అని ఈ మీటర్ల వల్ల కరెంటు బిల్లులు రెండింతలు అవుతాయని కరెంటు చార్జీలు పెంచకుండా కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను దోపిడీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ప్రజలంతా బిజెపి వారి మాయమాటలు నమ్మ వద్దని కులం పేరుతో మతం పేరుతో దేశాన్ని విడదీసి దేశ సంపదను కొల్లగొడుతున్నారని ప్రజలు గుర్తించాలని ఆయన కోరారు ఆయన వెంట నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పాలకవీడు మండల సిపిఐ కార్యదర్శి మూళ్ళ జానయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ ప్రజాసంఘాల నాయకులు బండి శ్రీనివాస్ పొనుగోటి శ్రీనివాసులు ఉన్నారు

# రక్తదానం అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడవచ్చు


**-ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ కుమార్ దీపక్**



**మంచిర్యాల మే 15, (సామాజిక తెలంగాణ)**
రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడవచ్చు అని మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ "స్థానిక సంస్థలు" రెడ్ క్రాస్ జిల్లా ఉపాధ్యక్షుడు పి. చంద్రయ్య, జిల్లా కార్మిక శాఖ అధికారి,నోడల్ అధికారి దుర్గం క్రాంతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా గర్భిణులకు ప్రసవ సమయంలో, రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి అత్యవసర పరిస్థితులలో, సికిల్ సెల్ తల సేమియా వ్యాధిగ్రస్తుల ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. యువత రక్తదాన శిబిరాలలో స్వచ్ఛందంగా పాల్గొని ప్రజల ప్రాణ రక్షణలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ, ఈ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా తమ వివరాలతో సభ్యత నమోదు చేసుకొని, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి అందించే సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# చౌటుప్పల్ ప్రజలకు నీటి ఎద్దడి కలగకుండా పకడ్బందీ చర్యలు: అదనపు కలెక్టర్ భాస్కర్ రావుల

**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, మే 15**
చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కర్ రావు గారి అధ్యక్షతన అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాల నేపథ్యంలో జరిగిన ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గారు, స్థానిక ఆర్‌డిఓ గారితో కలిసి వార్డుల వారీగా తాగునీటి సమస్యలపై కౌన్సిలర్లతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవి దృష్ట్యా ప్రజలకు ఎటువంటి తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ యంత్రాంగంపై ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వార్డులలో సమానంగా నీటి సరఫరా జరిగేలా చూడాలని చైర్‌పర్సన్‌కు సూచించారు. నీటి ఎద్దడి తలెత్తకుండా కమిషనర్, ఏఈ మరియు క్షేత్రస్థాయిలోని వాటర్ మెన్లతో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే ప్రైవేట్ బోర్ల లీజు, అదనపు ట్యాంకర్ల ఏర్పాటు: చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్‌లి







మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి మొగుదాల పావని రమేష్ గౌడ్ గారు మాట్లాడుతూ.. చౌటుప్పల్ పట్టణంలో నీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇప్పటికే అన్ని వార్డుల్లో సమృద్ధిగా నీరు ఉన్న బోర్లను గుర్తించామని తెలిపారు. అవసరమైన చోట ప్రైవేట్ బోర్లను లీజుకు తీసుకోవడం జరిగిందని, అదనంగా మరో 6 నీటి ట్యాంకర్లను కూడా లీజుకు తీసుకుని ప్రజలకు నీటి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ మాట్లాడుతూ అదనపు కలెక్టర్ గారి ఆదేశానుసారం ప్రజా ప్రతినిధుల సూచనలు సలహాలు తీసుకుంటూ ప్రజలకు నీటి కొరత లేకుండా మా టెక్నికల్ టీం, వాటర్ మెన్ లతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, అందరూ వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఆర్ఓ అంజయ్య, ఏఈ నితీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, టీడబ్ల్యూఐ సంతోష్ కుమార్, వాటర్ మెన్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నార్కోటిక్ స్నిఫర్ డాగ్‌తో బస్టాండ్, బస్సులు,పార్సిల్ కేంద్రాల్లో గోదావరిఖని వన్‌టౌన్ సి.ఐ ఇంద్రసేనారెడ్డి మరియు నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ పోలీసులు విస్తృత తనిఖీలు

మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్టాండ్ ప్రాంతం,కార్గో పార్సిల్ కేంద్రాలు,దుకాణాలు, పాన్ షాపులతో పాటు పలు బస్సుల్లో కూడా గోదావరిఖని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, నార్కోటిక్ వింగ్ ఇన్స్పెక్టర్ ఎం. రాజ్‌కుమార్ సమన్వయంతో శుక్రవారం నార్కోటిక్ స్నిఫర్ డాగ్ సహాయంతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గంజాయి సరఫరా, వినియోగాన్ని నియంత్రించడమే లక్ష్యంగా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నామని, నార్కోటిక్ స్నిఫర్ డాగ్‌లతో కూడా ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. తనిఖీలలో బీహార్‌కు చెందిన ఓ వ్యక్తి వద్ద ఉన్న బ్యాగ్ దగ్గరకు స్నిఫర్ డాగ్ వెళ్లి వాసన చూడడంతో అతడిని తనిఖీ చేయగా, బ్యాగ్‌లో పొగాకు (తంబాకు) ప్యాకెట్ లభించింది.ప్రభుత్వం నిషేధించిన గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్నా,విక్రయిస్తున్నా ప్రత్యేక శిక్షణ పొందిన ఈ డాగ్ క్షణాల్లో గుర్తించే సామర్థ్యం కలిగి ఉందని పేర్కొన్నారు. ఎవరైనా గంజాయి,మత్తు పదార్థాలు,



చిన్నపిల్లలకు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్లు,గుట్కా, సిగరెట్లు వంటి నిషేధిత వస్తువులు విక్రయించిన పక్షంలో కఠినచర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. బస్టాండ్‌లో ఉన్న ప్రయాణికుల బ్యాగులు, అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను తనిఖీ చేశారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలను సేకరించారు. గంజాయి,మత్తు పదార్థాలు బస్సులు, రైల్వే మార్గాలు, ప్రైవేట్ వాహనాలు, కార్ల ద్వారా తరలిస్తున్నారని తెలిపారు. ప్రయాణికులు బస్సులు,రైళ్లలో ప్రయాణించే సమయంలో ఎవరైనా అనుమానాస్పదంగా బ్యాగులతో కనిపించినా,మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిసినా వెంటనే స్థానిక పోలీసులకు లేదా తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో టోల్ ఫ్రీ నంబర్ 1908 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నార్కోటిక్ టీమ్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది,నార్కోటిక్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌కు ఘనంగా సన్మానం



జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి

ఇబ్రహీంపట్నం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల రాష్ట్రస్థాయి ఫలితాల్లో ప్రథమ స్థానంలో నిలిచినందుకు గానూ,ఇటీవల ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రిన్సిపల్ సంజీవ్ అవార్డుతో పాటు నగదు బహుమతిని అందుకున్నారు.ఈ నేపథ్యంలో కళాశాలను సందర్శించిన ఎంపీడీఓ చిప్ప గణేష్,ప్రిన్సిపల్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ప్రభుత్వ కళాశాల ఈ స్థాయి గుర్తింపు సాధించడం గర్వకారణమని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ,కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల్‌లో రసవత్తరంగా ప్రారంభమైన 16వ జాతీయ ఓపెన్ తైక్వాండో పోటీలు

జోగులాంబ గద్వాల్ జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక ) మే 15 :

గద్వాల్ పట్టణంలోని బృందావన్ గార్డెన్‌లో తొలిసారిగా నిర్వహిస్తున్న 16వ జాతీయ ఓపెన్ తైక్వాండో పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గద్వాల్ మున్సిపల్ చైర్‌పర్సన్ జయలక్ష్మి నర్సింహులు, వైస్ చైర్మన్ శంకర్, గద్వాల్ వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ హనుమంతు, పట్టణ కౌన్సిలర్లు, సంస్కార్ స్కూల్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. నాట్య తరంగిణి డాన్స్ అకాడమీ నృత్య విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. అనంతరం ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అధికారికంగా 16వ జాతీయ ఓపెన్ తైక్వాండో పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గద్వాల లో జాతీయ స్థాయి తైక్వాండో పోటీలు నిర్వహించడం



ఎంతో గర్వకారణమని తెలిపారు. దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు, కోచ్‌లు, తల్లిదండ్రులకు హృదయపూర్వక స్వాగతం మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో ఇలాంటి పోటీల పాత్ర ఎంతో ముఖ్యమని, గద్వాల్‌కు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకువస్తాయని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొంటున్న ప్రతి క్రీడాకారుడు తమ ప్రతిభను చాటి రాష్ట్రం, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న



తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు ముట్ట శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ మాస్టర్ కె. శ్రీహరి మరియు అసోసియేషన్ సభ్యులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలకు తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ జాతీయ పోటీలకు దాదాపు 20 రాష్ట్రాల నుంచి సుమారు 1000 మంది క్రీడాకారులు విచ్చేయగా,రెండు రోజుల పాటు పోటీలు కొనసాగనున్నాయి.

# సింగరేణి పాఠశాలలో డ్రాయింగ్ పోస్టులు మంజూరు చేయాలి



రామకృష్ణాపూర్ మే 14 (సామాజిక తెలంగాణ)

మందమర్రి సింగరేణి పాఠశాలలో ఇప్పటివరకు ఆర్ట్ డ్రాయింగ్ పోస్టు మంజూరు చేయడం లేదని విద్యార్థుల పేరెంట్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులును సంప్రదించగా సింగరేణి యాజమాన్యం డ్రాయింగ్ పోస్టు మంజూరు చేయలేదని మా స్కూలుకు డ్రాయింగ్ పోస్టు మంజూరు అయితే సంతోషకరమని ఆయన అన్నారు. అదేవిధంగా డీజీఎం పర్సనల్ సిహెచ్ అశోక్ ను సంప్రదించగా కొత్తగూడెం సింగరేణి ఎడ్యుకేషనల్ జిఎంతో మాట్లాడి త్వరలోనే కాంట్రాక్టు పద్ధతులో నైన మందమర్రి సింగరేణి హై స్కూల్ కు ఆర్ట్ డ్రాయింగ్ పోస్టు మంజూరు చేయిస్తానని ఆయన తెలిపారు.విద్యా హక్కు చట్ట ప్రకారం ప్రతి హై స్కూల్లో డ్రాయింగ్ మ్యూజిక్ పోస్టు ఉండాలని నిబంధనలు ఉండగా వాటిని తుంగలో తొక్కుతు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. విద్యను ఆటపాటలతో మానసిక ఉల్లాసానికి క్రీడలు చిత్రలేఖనం విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఎంతో మేలు చేస్తాయని విద్యార్థులలో దాగున్న సృజనాత్మకతను వెలికి తీయాలన్నారు. ఇప్పటికైనా సింగరేణి పాఠశాలలో సింగరేణి యాజమాన్యం సరైన నిర్ణయం తీసుకొని కాంట్రాక్ట్ పద్ధతిలోనైనా అన్ని సింగరేణి పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం డ్రాయింగ్ పోస్ట్ మంజూరు చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు అన్నారు.

# గండీడ్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా అనంత లక్ష్మారెడ్డి



గండీడ్, మే 14 (సామాజిక తెలంగాణ)

గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అనంత లక్ష్మారెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి సహకారంతో పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుంటానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# ఘనంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశము ముఖ్యఅతిథిగా పాల్గొన్న

**-మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్.**



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, మే 15.



చౌటుప్పల్ బంగారిగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో యండి. పర్వీన్ మరియు యస్ కె. ఫరీన్ గారు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ గారు,మరియు వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ ,20వ వార్డు కౌన్సిలర్ యండి హన్నుబాయ్,17 వ వార్డ్ కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు,షాదీ ఖానా చైర్మన్ ఎస్కె కరీం,కో-ఆప్షన్ మెంబర్స్ యండి బాబషరిప్, యస్ కె జానిబాబు, సంద గళ్ళ విజయ సతీష్ , పస్తం గంగారాములు, షాది ఖానా మాజీ చైర్మన్ ఎండి ఎజాస్ పాషా, ఎండి ఇబ్రహీం,ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ గారు, మాట్లాడుతూ... ప్రతీ పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు అద్యక్షులు ఉడుగు వెంకటేశం గౌడ్ మరియు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు యండి చోటే బాయ్, యండి వాహిద, మిరియాల సునీత, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు

# ములుగు ఎసిపి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన ఎన్. ఎచ్చ్.ఆర్సి. అండ్ డబ్ల్యూ.ఈ.వో.సభ్యులు



సామాజిక తెలంగాణ మే 15 ఇల్లందు

ఇల్లందు ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు. శీతల పానియలు పంపిని చేసినారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ ఆండ్ ఉమెన్ ఎంపవర్ మెంట్ ఆర్గనైజెషన్ ఆధ్వర్యంలో ఇల్లందు ప్రభుత్వ హస్పటల్లో ములుగు ఎసిపి ఈ. కిషోర్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గోన్న సంస్థ నేషనల్ చైర్మన్ మహమ్మద్ మొహినుద్దీన్ చేతులమీదుగా కేక్ కట్ చేశారు.అనంతరం ఇల్లందు ప్రభుత్వ హస్పటల్ సుపరింటెండెంట్ హర్షవర్ధన్ తో పాటు వైద్య సిబ్బందిని శాలువాతో సత్కరించిన అనంతరం రోగులకు పండ్లు. శీతల పానీయాలు పంపిణీని చేశారు. ఈ కార్యక్రమం లో చీఎ=జడఔజూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అదేర్ల రాధాగోవిందు. భద్రాద్రి కొత్త గూడెం జీల్లా ఆర్గనైజీంగ్ సెక్రటరి కాకటీ సతీష్. కనుకుల సత్యం దేరంగుల శంకర్ మహిళా విభాగం ఇల్లందు మండల ప్రెసిడెంట్ మొకాళ్ళ శిరిషా. కమటం వైశాలి. రాజమున్నురు విజయ పామర్తి శ్రావణి యలగందుల లావణ్య కుంజా హెమలత ఖమ్మం జీల్లా కార్యదర్శి మదగాని నాగేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు.

# ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య

**-కిష్టాపూర్‌లో ఉత్సాహంగా ' జయశంకర్ బడిబాట' కార్యక్రమం.**

**-పిల్లలను చేర్పించాలని సర్పంచ్ మహేశ్ పిలుపు.**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 15, (సామాజిక తెలంగాణ):

జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజాపాలనలో భాగంగా గురువారం 'జయశంకర్ బడిబాట' కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ దుర్గం మహేశ్ ఆధ్వర్యంలో "ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య" అంటూ ర్యాలీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం. రమణారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మీ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం మన ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి అని తల్లిదండ్రులకు, గ్రామ పెద్దలకు హృదయపూర్వక విజ్ఞప్తి చేశారు. అనంతరం పిల్లల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల విద్యా ప్రగతిపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాయ శ్రీధర్, వార్డు సభ్యులు తాడువాయి మునీందర్ రెడ్డి, చందుపట్ల సత్యనారాయణ రెడ్డి, ప్రజా ప్రతినిధులు ఎర్రం మనోహర్ రెడ్డి, కట్కూరి కార్తీక్ రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోరక్ష చట్టాలను కఠినంగా అమలు చేయాలి

**-డి.ఎస్.పి, సీఐ, ఎమ్మార్వో లకు విశ్వ హిందూద పరిషత్ బజరంగ్దళ్ వినతి**





సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, మే 15

బక్రీద్ పండుగ సందర్భంగా గోరక్ష చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కోరుతూ విశ్వందు పరిషత్ బజరంగ్దళ్ నాయకులు డీఏస్పీ మసుదన్ రెడ్డి, సీఐ మన్మధ కుమార్, ఎమ్మార్వో కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోమాతను సకల దేవత స్వరూపంగా భావిస్తూ వేదకాల నుంచి ఆరాధిస్తున్నామని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ పర్యావరణ పరిరక్షణ వ్యవసాయ మానవ ఆరోగ్య రక్షణలో గోమాత కీలక పాత్ర పోషిస్తుందన్నారు. బక్రీద్ సందర్భంగా గోవధ మరింత పెరుగుతోందని, చట్టా అమలు యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. గోవధశాలను తక్షణమే మూసివేయాలని డిమాండ్ చేశారు. గో సంతతి రక్షించడంతోపాటు రవాణా వాహనాలను సీజ్ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ జిల్లా గోగు రవి, విశ్వహిందూ పరిషత్ జిల్లా సహాయ కార్యదర్శి గరిశే శేఖర్,గోపనగోని నరేష్, చింతల శ్రీశాంత్, ఎల్లంకి అఖిల్, ఎర్ర దిలీప్, శ్రీకాంత్, నాగేల్లి సందీప్, చెరుకు చందు, ఉదయ్, ఇమ్మడి ఈశ్వర్ పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ తీగుళ్ల చంద్రయ్య

సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా , చౌటుప్పల్ మండలం న్యూస్ , మే 15

చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన రేషన్ కార్డులు రావడం ప్రతి పేదింటికల అని లబ్ధిదారులు 1. ఆమనగంటి మహేష్ 2. చీమ కండ్ల కిషన్ 3. చీమ కండ్ల కిరణ్ తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న ఉప సర్పంచ్ గడ్డం సత్తయ్యగ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బక్క మల్లయ్య ,ప్రధాన కార్యదర్శి తీగుళ్ల బాలరాజు, మాజీ సర్పంచులు తీగుళ్ల పెంటయ్య, చింతపల్లి వెంకటరెడ్డి, వార్డు సభ్యులు తీగుళ్ల శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు నత్తి బుచ్చయ్య,చెక్క లింగస్వామి, దోర్నాల బిక్షపతి, దోర్నాల సోమయ్య,



బక్క స్వామి, తీగుళ్ల కృష్ణ, రామకృష్ణారెడ్డి, రామస్వామి, నూనె శ్రీనివాస్, పాప గళ్ళ లింగస్వామి, చెక్క మల్లయ్య,అంజయ్య, రాములు, లక్ష్మయ్య , అచ్చయ్య, శీను , బుచ్చయ్య,యూత్ కాంగ్రెస్ సభ్యులు చెక్క సాయి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నీలాద్రి స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 3.02 కోట్ల టిటిడి నిధులు మంజూరు

**- మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కృషితో నీలాద్రి క్షేత్రానికి మహర్దశ**

**- టిటిడి ఛైర్మన్ బి.ఆర్. నాయుడు కి ఆలయ కమిటీ కృతజ్ఞతలు**




పెనుబల్లి (మే 15) సామాజిక తెలంగాణ.

పెనుబల్లి మండలం లోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీ నీలాద్రి స్వామి వారి దేవస్థాన అభివృద్ధిలో ఒక కీలక అడుగు పడింది. గత పదేళ్లుగా సరైన నిధులు లేక, ఆదరణ కరువై అభివృద్ధిలో వెనుకబడిన ఈ ఆలయానికి, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజ్ఞప్తి మేరకు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో తిరుమల తిరుపతి దేవస్థానం (TTD) నుండి రూ. 3,02,50,000/- నిధులు మంజూరయ్యాయి .ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండలంలోని ప్రసిద్ధ పురాతన ఆలయమైన శ్రీ నీలాద్రి స్వామి వారి దేవస్థానం అభివృద్ధి పనుల కోసం 3,02,50,000/- (మూడు కోట్ల రెండు లక్షల యాభై వేల రూపాయలు) ఆర్థిక సహాయం మంజూరు చేయాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తిరుమల తిరుపతి దేవస్థానం (TTD) ఛైర్మన్ బి.ఆర్. నాయుడు ని కోరారు. తుమ్మల అభ్యర్థనను గౌరవించి టిటిడి ఛైర్మన్ బి.ఆర్. నాయుడు నిధులు మంజూరుకు కృషి చేశారు. డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సత్తుపల్లి ఎమ్మెల్యే గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి, మంత్రి తుమ్మల సహకారంతో నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగానే నీలాద్రి స్వామి ఆలయానికి నిధుల సాధనలో విజయం సాధించారు. మంజూరైన ఈ నిధులతో ఆలయ తూర్పు మరియు ఉత్తర ప్రాకారాల (Prakarams) నిర్మాణాన్ని అత్యంత వైభవంగా చేపట్టనున్నారు. దీనివల్ల ఆలయ ఆధ్యాత్మిక వారసత్వం పరిరక్షించబడటమే కాకుండా భక్తులకు మెరుగైన సౌకర్యాలు లభించనున్నాయి. నిధులు మంజూరు చేసిన టిటిడి ఛైర్మన్ బి.ఆర్. నాయుడు కి, నిధుల విడుదల కోసం ప్రత్యేకంగా కృషి చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ,ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కి ఆలయ ఛైర్మన్ చీకటి చిన్న నరసింహా రావు మరియు ఆలయ కమిటీ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ల సమన్వయంతో నీలాద్రి క్షేత్రం త్వరలోనే సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబడుతుందని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తల్లాడ మండల బిఆర్ఎస్ పార్టీ యువత

**-వైభవంగా జరిగిన శ్రీకాంత్ వివాహ రిసెప్షన్ వేడుక...**



తల్లాడ మీ 15,సామాజిక తెలంగాణ న్యూస్...

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయనున్న ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రధాన అనుచరులు శ్రీకాంత్ వివాహ రిసెప్షన్ మహోత్సవ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల యువజన విభాగం అధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి (ఎస్ ఎస్ రెడ్డి )బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాంపాటి శశి కుమార్,బిఆర్ఎస్ తల్లాడ టౌన్ ఉపాధ్యక్షులు సంఘసాని శ్రీను మరియు బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వింగ్ గంజాయి శివకుమార్ పాల్గొని వారిని ఆశీర్వదించారు. అనంతరం రాకేష్ రెడ్డితో మాట్లాడి పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## జనగణన సర్వేను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి డిపిఓ యాదయ్య



సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి

మెదక్ జిల్లా టేకుమల్ మండల్ శేరిపల్లి గ్రామం లో మొదటి విడత జనాభా లెక్కలు జన గణన కార్యక్రమాన్ని పరిశీలించిన మెదక్ జిల్లా పంచాయతీరాజ్ అధికారి (డీపీవో ) యాదయ్య సార్ గ్రామంలో ఎన్యూమరేటర్లు చేస్తున్న జనగణన సర్వేను పరిశీలించి చాకలి చంద్రయ్య మరియు లలిత కుటుంబాల సర్వేలో పాల్గొనడం జరిగింది ప్రతి కుటుంబాన్ని ప్రతి ఒక ఇంటిని సర్వే చేయవలసిందిగా సూచించడం జరిగింది జనగణన సర్వేకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు కానీ యాప్ యొక్క సర్వర్ సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలిపాలని సూచించడం జరిగింది ఎన్యూమరైటర్లు శ్రీవిద్య గారు టేక్మాల్ ఇంచార్జ్ ఎంపీఓ ఎన్ పి ఓ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ గ్రామ సర్పంచ్ దేవప్రసాద్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి రవీందర్ రెడ్డి ఫీల్డ్ ఆఫీసర్ మంగలి మోహన్ తదితరులు పాల్గొన్నారు

## భువనగిరి లో డ్రగ్స్ కలకలం

**-బ్రౌన్ షుగర్ అమ్ముతున్న నేరస్తులను పట్టుకున్న పోలీసులు**

**-5లక్షలు విలువ గల డ్రగ్స్ స్వాధీనం**

**-కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలింపు**




భువనగిరి,మే 15 సామాజిక తెలంగాణ

శుక్రవారం మధ్యాహ్నం విశ్వసనీయ,సమాచారం మేరకు,భువనగిరి పట్టణం లోని ప్రభుత్వ,జూనియర్ కాలేజీ గ్రౌండ్లో డ్రగ్స్ అమ్ముతు న్నారని,తెలియగా ఎస్సై లక్ష్మీనరసయ్య సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించగా ఇద్దరు వ్యక్తులు అనుమా నాస్పదంగా తిరుగుచుండగా వారిని,ఆపి ప్రశ్నించగా వారి యొక్క,పేర్లు హబీబుర్రహ్మాన్ 48 సం /మరియు ఎస్.కె ఖాదిర్,30,వారి వద్ద 50 గ్రాములు బ్రౌన్ షుగర్ ను సీజ్ చేయడం జరిగిందని పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపారు ఇట్టి బ్రౌన్ షుగర్ విలువ సుమారు,5 లక్షలు ఉంటుందని దీనిని వీరు పశ్చిమబెంగాల్ మరియు బంగ్లాదేశ్ బార్డర్ వద్ద గల మాల్దా,జిల్లా నుంచి తీసుకు వచ్చి ఇక్కడ అధిక లాభాలకు అమ్ముతున్నారని తెలిపారు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రెండు సేల్ ఫోన్ లను నగదును రికవరీ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని అన్నారు. అదే విధంగా పట్టణం లో ఎవరైనా అనుమానస్పదంగా తిరిగే వారిని గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే డ్రగ్స్ గంజాయి లాంటి ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకొని వారిపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని తెలిపారు.

## తాగునీటి కోసం ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు

**- ప్రతి ఇంటికి ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా**

**- సర్పంచ్ పెరికె నాగేశ్వరరావు,ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి ...**





తల్లాడ మే 15,సామాజిక తెలంగాణ న్యూస్...

తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ప్రజలు తాగునీటి కోసం ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఇంటికి ప్రతి వీధికి ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం తల్లాడ పంచాయతీలో తాగునీటిని ట్యాంకర్ల ద్వారా ప్రతి వీధికి తరలిస్తూ ప్రజలకు నీటిని అందిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ నీరు రాకపోయినప్పటికీ పంచాయతీలో మూడు ట్యాంకర్ల ద్వారా ప్రజలకు తాగునీరు అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి ఇంటికి నీరు వస్తాయని ఎటువంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. వేసవికాలం నేపథ్యంలో నీటి కొరత ఉందని, ప్రజలు కూడా నీటిని పొదుపుగా వాడుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఈవో శ్రీహరికృష్ణ,గ్రామ పంచాయతీ వర్కర్లు సురేందర్ రెడ్డి,చాంద్, మహంకాళీ కృష్ణ, చలిగంజి వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# తోగర్ పల్లి, అలియాబాద్ లో కే జే యస్ యూనిట్2 కు భూమి పూజ చేసిన మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర్, నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి జిల్లా 15,మే ( సామాజిక తెలంగాణ ).

సంగారెడ్డి నియోజకవర్గ కొండాపూర్ మండలం తోగర్ పల్లి గ్రామంలో కే జే యస్ పరిశ్రమ నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర్ రాజనర్సింహ, ఎంపీలు సురేష్ షెట్కర్,మాధవినేని రఘునందన్ రావు, ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ సంతోష్ పంకజ్, కే జే యస్ సంస్థ ఎండి గిరీష్ తదితరులు హాజరై పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం



పారిశ్రామికాఅభివృద్ధికి అత్యంత ప్రధాన్యత ఇస్తుందన్నారు. ఈరోజు నాకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. సంగారెడ్డి లో వేల మంది మహిళలకు, ఉపాధి కల్పించే పరిశ్రమ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సంగారెడ్డి ప్రజలు నన్ను ఓడించినందుకు నిర్మలకు టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ పదవి వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర్ రాజా నరసింహ ఈ నిర్ణయం తీసుకున్నారు అని అన్నారు. నన్ను అడగకుండానే వారు నిర్మలకు టి జి ఐ ఐ సి పదవి ఇచ్చారు అని అన్నారు. అనంతరం గ్రామ సర్పంచి దివ్యవాణి ప్రశాంత్ గౌడ్ మంత్రి శ్రీధర్ బాబు ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు

# కామ్రేడ్ మారోజు వీరన్న 28వ వర్ధంతి సభలను ప్రతి గ్రామాన ఘనంగా జరుపుకుందాం

**-ఇటుకులపహాడ్ లో 150 మంది అమరుల వర్ధంతి సభల కర పత్రాల ఆవిష్కరణ**

శాలిగౌరారం, మే 15, (సామాజిక తెలంగాణ):- కామ్రేడ్ మారోజు వీరన్న తో పాటు కుల వర్గ నిర్మూలన పోరు బాటలో అమరులైన 150 మంది కామ్రేడ్స్ వర్ధంతి సభలను అమరుల వారోత్సవ సభలుగా జరుపుకుందాం అనే కరపత్రాన్ని మండలం ఇటుకుల పహాడ్ గ్రామంలోని పిడిఎస్యు మాజీ రాష్ట్ర కార్యదర్శి నల్ల జగదీష్ విగ్రహం ముందు ఆవిష్కరరించారు. ఈ కార్యక్రమంలో బహుజన కమ్యూనిస్టు పార్టీ. బిసిపి నల్లగొండ జిల్లా నాయకులు బొల్లి కొండ లింగయ్య యాదవ్ మాట్లాడుతూ ఇండియా విప్లవోద్యమ రథసారథి మలిదశ తెలంగాణ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ మారోజు ఒకవైపు కుల నిర్మూలన కోసం కుల అస్తిత్వ ఉద్యమాలను వర్గ నిర్మూలన కోసం వర్గ సంఘాలను ఈ రెండు ఉద్యమాలను ఏకతాటిపై తీసుకువచ్చి మారోజు వీరన్న మా తండాలో మా రాజ్యం అనే నినాదంతో మొదలై తెలంగాణలో మేమెంతమందిమో మాకంత వాటా నినాదంతో తెలంగాణ మహాసభను స్థాపించి కుల నిర్మూలన



కోసం కుల అస్తిత్వ ఉద్యమాలను వర్గ నిర్మూలన కోసం వర్గ సంఘాలను నిర్మించి కుల నిర్మూలన చైతన్యాన్ని పెంపొందించి అణగారిన కులాల ఐక్య దండోరా మహాజన ఫ్రంట్ ఏర్పాటు చేసాడని అన్నారు. అణగారిన కులాల ప్రజలు ఏకమైతే ఆనాడు ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి అగ్రకుల దురాహంకారి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పీఠం కదిలిపోతుందనే భయంతో వెన్నులో వణుకు పుట్టి బెంబేలెత్తి న ఆనాడు ఉన్న చంద్రబాబు నాయుడు పాసిస్ట్ ప్రభుత్వం 1999 మే 16న వీరన్న ను హైదరాబాద్ నగరంలో నేరేడుమెట్ల లో పట్టుకొని రాజకీయంగా ఎదిరించలేక రాజకీయ హత్య చేసి ఎన్కౌంటర్ చేసి కరీంనగర్ జిల్లా నర్సింగాపూర్ లో మామిడి తోటలో మృతదేహాన్ని పడ వేసి ఎన్కౌంటర్ కట్టుకథ అల్లిందని అన్నారు. ఆనాడు చంద్రబాబు నాయుడు ఫాసిస్ట్ ప్రభుత్వం ఈ దేశంలో మార్క్సిస్టులు అంబేద్కరిస్టులు ఏకతాటిపైకి వచ్చి కుల నిర్మూలన చైతన్యంతో ప్రజా ఉద్యమాలను ఒకే ప్రజా ఉద్యమంగా రాజ్యాధికారం దిశగా పోరాడాలని అప్పుడే ఇండియాలో సామాజిక న్యాయం రాజ్యాధికారం ఇండియాలో విప్లవం విజయవంతం అవుతుంది అంతవరకు విప్లవ అనేది రాదని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన మహాసభ. బి ఎమ్ ఎస్ నల్లగొండ జిల్లా కన్వీనర్ చెట్టుపల్లి కాశి రామ్ మాదిగ బహుజన కూలి రైతు సంఘం. జిల్లా నాయకులు గుత్తా వెంకట్ రెడ్డి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నల్గొండ జిల్లా కార్యదర్శి సాగర్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జి రవి, బూరుగు సత్తయ్య ,ఇటుకులపాడు గ్రామ నాయకులు అక్కినపల్లి శ్రీరాములు, మూసి ప్రాజెక్టు మాజీ చైర్మన్ సాధుర నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు

మందమర్రి మే 15, (సామాజిక తెలంగాణ): పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త గని తీసుకురాని వాళ్ళు కాంగ్రెస్పై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. శుక్రవారం మందమర్రి ప్రెస్ క్లబ్ లో పట్టణ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పుల్లూరి లక్ష్మణ్,సోతుకు సుదర్శన్,ఏడుకోళ పవన్ కుమార్ లు మాట్లాడుతూ.. పదేళ్లు రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పాలించిందని సింగరేణి వ్యాప్తంగా ఒక్క గని కూడా తీసుకరలేకపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణ సింగరేణిలో కొత్త గనుల ఏర్పాటుకు యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. గురువారం కేకే పై గని సందర్శించి పని స్థలాలను పరిశీలించిన చెన్నూరు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామిని విమర్శించడం సమంజసం కాదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం



పదేళ్లలో ఏ ఒక్క నాయకుడు,మంత్రి భూగర్భ గణిలోకి దిగి పని స్థలాలను పరిశీలించిన దాఖలాలు లేవని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో కార్మికుల సంక్షేమ లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను ఒక ఏటీఎంగా వాడుకున్నదని,సింగరేణి సొమ్ములను ఇతర ప్రాంతాలకు వాడుకొని సింగరేణి దివాలా తీయించేలా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి పట్ల వ్యవహరిస్తున్న తీరుకు బిఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉద్యోగాలకు గ్రంధాలయాలు కీలకం

**-గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ**

భువనగిరి,మే 15 సామాజిక తెలంగాణ

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర,వ్యాప్తంగా మే 11 నుండి,17 వరకు విద్య వారోత్సవాలు జరుగుతున్నాయి. వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం, యాదాద్రి భువనగిరి,జిల్లా కేంద్ర గ్రంథా లయంలో విద్య వారోత్స వాల భాగంగా నేడు గ్రంథాలయ దినోత్సవ,సందర్భంగా పుస్తక,ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా,జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎండి అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తీ పాల్గొని మాట్లాడుతూ పాఠకులకు వివిధ,రకాల కాంపిటేషన్ పుస్తకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం



చేసుకోవాలని అన్నారు. పాఠకులకు ఎలాంటి ఇబ్బందిగా ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. అదే విధంగా,ప్రతి స్కూల్ నుంచి వారానికి ఒక్కరోజు స్కూల్ విద్యార్థు లను గ్రంథాలయానికి వచ్చే విధంగా,కృషి చేస్తానన్నారు పుస్తక ప్రియులు యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులు డీఈఓ. సత్యనారాయణ రావు మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి ఎం ఈ ఓ నాగార్జున రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల 9,వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ బొంతల నర్సింగ్ కాంగ్రెస్,పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కూర వెంకటేష్, బాలేశ్వర్ సార్ లైబ్రరీ,లీడర్స్,పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినో నీడలో మనిషి- మంజుల పత్తిపాటి

సామాజిక తెలంగాణ,

అడవుల గుండెలో గొడ్డలి గాయంతో
స్వచ్ఛమైన చల్లని గాలి ఆవిరి అయిపోయింది..!
కాలుష్యపు పొగలు ఎగసి
పక్షుల పాటల మాధుర్యం
మాయమైపోయింది..!
పచ్చదనం పెరిగితే చల్లని రేపు వస్తుంది అని
గ్రహించలేకపోతున్నాం..!
పచ్చని పంట పొలాలను వెంచర్లు చేస్తూ...
నేలతల్లి శరీరానికి తూట్లు పొడుస్తున్నాం
అని గ్రహించలేకపోతున్నాం..!
ఎల్ నినో ప్రకృతి శ్వాసలో పుట్టిన అలజడే
కాని .. మన పాపాల వేడితో అది ప్రళయగర్జనయి
మన మీదకు వస్తుంది..!
ఒక వైపు ఎండల తుపాను నేలని కాలుస్తుంటే...
మరో వైపు వరదల రాక్షసి ఊర్లను ముంచేస్తుంది
ఇది ప్రకృతి కోపం కాదు మనం చేసిన పాపం
ప్రళయగర్జనయి మన మీదకు వస్తుంది..!
కాబట్టి ఇప్పటికైనా మేలుకో మనిషీ...
ఒక మొక్క నాటు...
భూమి నవ్వేలా ప్రేమతో మొక్కను కాపాడి...
బావితరాల భవిష్యత్తును నిలబెట్టు..!



రచన: మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218.

# ఉచిత వైద్య శిబిరమును ప్రారంభించిన సర్పంచ్ తీగుళ్ల చంద్రయ్య



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, మే 15.

99 రోజుల ప్రణాళికలో భాగంగా చౌటుప్పల మండలంలోని, చిన్నకొండూరు గ్రామంలో టిబి జబ్బు పై ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన బీబీనగర్ నిమ్స్ ఆస్పత్రి వారు దీన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ తీగుల చంద్రయ్య మాట్లాడుతూ... ఎక్స్ రే మిషన్ సదుపాయం కూడా ఉందని ఊపిరితిత్తుల సమస్యలు ఏ ఉన్న ఉచితంగా ఈ యొక్క శిబిరం వారు గ్రామస్తులకు వైద్యం చేస్తారని మందులు కూడా ఇస్తారని తెలియజేశారు. సర్పంచ్ గారికి బీబీనగర్ ఎమ్స్ డైరెక్టర్ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు దీప అంజిరెడ్డి , చెక్క లింగస్వామి, దేవరకొండ బ్రహ్మయ్య, గ్రామ మహిళలు వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తండ్రి లేని నిరుపేద కుటుంబానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి భరోసా








సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, మే 15

చౌటుప్పల్ మున్సిపాలిటీ 14వ వార్డుకు చెందిన పబ్బు శివ అనారోగ్యంతో మరణించారు, వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తానని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు హామీ ఇచ్చారు. హామీ మేరకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా 2 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చెక్కును మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి క్యాంప్ కార్యాలయంలో( లక్కారం ) చెక్కును బాధిత కుటుంబానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, ఉబ్బు వెంకటయ్య,చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, మునుగోడు ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్ గార్ల చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్ ,కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు, కో ఆప్షన్ నెంబర్స్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.,

## జన్మదినం సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ఆశీర్వాదం తీసుకున్న బోయ దేవేందర్



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్ , మే 15.

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్ తన జన్మదిన సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారిని కలిసి వారి ఆశీర్వాదమును తీసుకోవడం జరిగింది. వారి సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన కార్యక్రమం ను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు ఉప్పు భద్రయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, మండల కాంగ్రెస్ నాయకులు తోర్పునూరి లింగస్వామి గౌడ్, వార్డు మెంబర్ వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి

**– బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి సర్వయ్య డిమాండ్.**



శాలిగౌరారం, మే 15,( సామాజిక తెలంగాణ):–

పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు 3 రూపాయలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి సర్వయ్య తీవ్రంగా ఖండించారు. ఈ పెంపు వల్ల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యుడిపై తీవ్ర భారం పడుతుందని ఆయన అన్నారు. ఓ ప్రకటనలో మామిడి సర్వయ్య మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రజలకు పొదుపు మంత్రం వల్లిస్తూనే మరోపక్క భారం మోపే విధంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం దారుణం అన్నారు. కేంద్ర ప్రభుత్వ పర్మిషన్ లేకుండా పెట్రోలియం కంపెనీలు ఎన్నడైనా రేట్లు పెంచాయా అని ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో రవాణా రంగంతో పాటు ఉత్పత్తి, అయేక్స్ వస్తువుల ధరలు పెరిగి సామాన్యుడి జీవనం దుర్భరంగా మారుతుంది అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచే పరిస్థితి తెచ్చింది అని ఆయన విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజలపై భారం పడకుండా వెంటనే ధరలు తగ్గించి నష్ట నివారణ కోసం ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలని ఆయన డిమాండ్ చేశారు .

## శని అమావాస్యకు సర్వం సిద్ధం

**- సర్వాంగ సుందరంగా దత్తక్షేత్రం**

**- వేసవి దృ టీసీష్యా అన్ని ఏర్పాట్లు పూర్తి**





జహీరాబాద్: సామాజిక తెలంగాణ ప్రతినిధి మే 15.

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామంలో ఉన్న శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ ఆవరణలోని శ్రీ శనీశ్వర స్వామి దేవాలయం శని అమావాస్య, శని జయంతి వేడుకలకు సర్వం సిద్ధం చేశారు. శని అమావాస్య సందర్భంగా భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆశ్రమం పీఠాధిపతులు అవధూత గిరి, సిద్దేశ్వరానందగిరి, ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం తెలిపారు. వేసవి తీవ్రతను పరిగణనలోకి తీసుకొని తాగునీరు, నీడ ఏర్పాట్లు, క్యూలైన్ నిర్వహణ వంటి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా శనేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, నవగ్రహారాధన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. శని అమావాస్య అనేది శనివారం అమావాస్య తిథి కలిసివచ్చే పవిత్ర దినంగా భావిస్తారు. ఈ రోజున శనేశ్వర స్వామిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే శని దోషాలు నివారించి, కష్టాలు తొలగి, శుభఫలితాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపాశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే సత్తుపల్లి నంబర్ 1

సత్తుపల్లి: (మే 15), సామాజిక తెలంగాణ.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇళ్లు' పథకం అమలులో సత్తుపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని (State Rank 1) కైవసం చేసుకుంది.

హైదరాబాద్‌లోని గృహ నిర్మాణ శాఖ ప్రధాన కార్యాలయంలో మంత్రులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు వాకిటి శ్రీహరి సమక్షంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్న స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కృషితో ఈ అరుదైన గౌరవం దక్కింది.

సత్తుపల్లి నియోజకవర్గ ప్రగతి గణాంకాలు:

మంజూరైన ఇళ్లు: 3,433 (98% మంజూరు పూర్తి)

ప్రారంభమైన పనులు (Grounded): 3,267 (93.3%)

పూర్తయిన ఇళ్లు: 1,503




వెచ్చించిన నిధులు: 99.93 కోట్లు

2దీఎఖ హౌసింగ్: నియోజకవర్గంలో చేపట్టిన 1,229 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఇప్పటికే 1,160 ఇళ్లు పూర్తి కాగా, 95.72% గృహ ప్రవేశాలు కూడా జరిగాయి.

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సమన్వయంతో నియోజకవర్గంలో హౌసింగ్ పనులు శరవేగంగా సాగుతున్నాయని, రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాలకు సత్తుపల్లి ఆదర్శంగా నిలిచిందని ప్రశంసించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తూ, పేదలకు సొంత ఇంటి కల నెరవేరుస్తున్నందుకు ఎమ్మెల్యే కి నియోజకవర్గ ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## దళిత బంధు కోసం మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయింపు అందరికీ పథకం అందేలా చర్యలు: చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 15 మే 26

జమ్మికుంట పట్టణ పరిధిలోని కొత్త మున్సిపల్ కార్యాలయం ముందు దళిత బంధు బాధితులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్పందించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దళిత బంధు పథకం ఇప్పటికే కొంతమందికి అందిందని తెలిపారు. ఇంకా కొందరికి రెండో విడతలో పథకం అందాల్సి ఉందని, సంబంధిత అధికారులతో చర్చించి అర్హులైన ప్రతి ఒక్కరికీ దళిత బంధు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు చింతల శ్రీనివాస్, చంద రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు .

## ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు సైకిల్‌పై వార్డు సందర్శన

**-జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్**





సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 15 మే 26

జమ్మికుంట పట్టణ పరిధిలోని 15వ వార్డులో శానిటేషన్ పరిశుభ్రత పనులను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ సైకిల్‌పై సందర్శిస్తూ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో శానిటేషన్ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించబడుతున్నాయో లేదో టీమ్‌వర్క్ ద్వారా పరిశీలిస్తున్నామని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు అవసరమైతే తప్ప వాహనాల వినియోగాన్ని తగ్గించాలని సూచించిన నేపథ్యంలో, ప్రజలకు అవగాహన కల్పించేందుకు తాను సైకిల్‌పై వార్డు సందర్శన చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి, స్థానిక కౌన్సిలర్ పాతకాల మౌనిక అనిల్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, ఏఈ వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా మే 20న మెడికల్ షాపుల బంద్




సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 15 మే 26

దేశవ్యాప్తంగా మెడికల్ షాపులు మే 20, 2026 (బుధవారం) రోజున పూర్తిగా బంద్ కానున్నాయి. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ (AIOCD) పిలుపుతో ఈ బంద్ చేపట్టబడుతోంది. ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలపై వ్యతిరేకత వ్యక్తం చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. దేశంలో సుమారు 12.40 లక్షలకుపైగా మెడికల్ షాపులు ఈ బంద్‌లో పాల్గొననున్నాయి. ఆన్‌లైన్ మెడిసిన్ విక్రయాల వల్ల స్థానిక మెడికల్ దుకాణాల వ్యాపారం తీవ్రంగా ప్రభావితమవుతోందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ బంద్ కారణంగా అత్యవసర మందులు అవసరమైన వారు ముందుగానే మందులు కొనుగోలు చేసుకోవాలని సూచిస్తున్నారు. అయితే, అత్యవసర సేవలకు సంబంధించిన కొంతమంది మెడికల్ షాపులు మాత్రమే పరిమితంగా పనిచేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులు సూచించారు .

## జైపూర్ కాంగ్రెస్ లో నూతనోత్సాహం

**-అధ్యక్షుడు విశ్వంభర్ రెడ్డిని శాలువాతో ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు.**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 15, (సామాజిక తెలంగాణ):

జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన చల్లా విశ్వంభర్ రెడ్డిని శుక్రవారం స్థానిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. మండల కేంద్రంలో ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు విశ్వంభర్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని తెలిపారు. సీనియర్ నాయకుల సలహాలు, యువత సహకారంతో మండలంలో పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తను కలుపుకొని గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన అన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి అందరం సమిష్టిగా కృషి చేస్తూ ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుండి పార్టీని మరింత పటిష్ఠం చేసేందుకు నిబద్ధతతో పనిచేస్తామని పేర్కొన్నారు. నూతన అధ్యక్షుడి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మండలంలో మరింతగా విస్తరిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తిరుపతి గౌడ్, అన్నం వెంకన్న, శివ్వారం సర్పంచ్ అంజన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు అంబాల రవీందర్ రెడ్డి, బోండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# నుస్తులాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం




(కరీంనగర్ జిల్లా/తిమ్మాపూర్ మండలం సామాజిక తెలంగాణ పత్రిక ప్రతినిధి ప్రవీణ్)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఆచార్య జయశంకర్ బడి బాట" కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి మరియు బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడానికి (4-14 ఏళ్లు) పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నుస్తులాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఈ కార్యక్రమం గురువారం రోజున ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో అడ్మిషన్లను 10% పెంచడం లక్ష్యంగా, ఈ బడి బాట కార్యక్రమం నిర్వహిస్తున్నాము. ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం నమోదు, డ్రాపౌట్లను తగ్గించడం, మరియు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి పిల్లలను, తల్లిదండ్రులను కలిసి గ్రామసభలు, ర్యాలీలు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వలస కుటుంబాల పిల్లల కోసం ప్రత్యేక శిక్షణా కేంద్రాలు మరియు సున్నా నమోదు పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ, సౌకర్యాలు పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు వసతులు, ఉచిత పుస్తకాలు, మరియు యూనిఫాం పంపిణీ చేస్తున్నాము. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం మరియు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించడం లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ వి రవీందర్, నుస్తులాపూర్ గ్రామ సర్పంచ్ టి సంధ్య, పంచాయతీ సెక్రటరీ ప్రేమ్ కుమార్, మరియు పాఠశాల స్టాఫ్ మెంబర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాయికోడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ దొంగతనానికి పాల్పడిన నిందితుడి అరెస్ట్

**-1 బైక్, 2 ఆటో రిక్షాలు స్వాధీనం చేసుకొని నిందితుడిని రిమాండ్‌కు తరలింపు.**

**-రాయికోడ్ ఎస్ఐ చైతన్య కిరణ్, సిబ్బంది పనితీరును అభినందించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్**




సామాజిక తెలంగాణ ప్రతినిధి రాజు మే 15

వివరాలలోకి వెళితే, మే 9వ తేదీన సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సంగాపూర్ గ్రామానికి చెందిన కాపాడి సుమన్ గౌడ్ తన ఇంటి ముందు పార్క్ చేసిన బైక్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని రాయికోడ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన రాయికోడ్ ఎస్ఐ ఎం.చైతన్య కిరణ్ సీసీటీవీ కెమెరాలు మరియు సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో నిందితుడి వద్ద నుండి 1 బైక్ మరియు 2 ఆటో రిక్షాలను స్వాధీనం చేసుకొని, అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలించారు నిందితుడు నారాయణఖేడ్ మండలం ర్యాకల్ గ్రామానికి చెందిన పండరి గౌడ్‌గా గుర్తించారు. నిందితుడిపై గతంలో కూడా పలు చోరీ కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఏటీఎం చోరీ కేసు, నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంట్లో బంగారు ఆభరణాల చోరీ కేసు, బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలయ చోరీ కేసులతో పాటు మరికొన్ని కేసుల్లో కూడా నిందితుడిగా ఉన్నట్లు తెలిసింది ఈ కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన రాయికోడ్ ఎస్ఐ ఎం.చైతన్య కిరణ్, సిబ్బంది పనితీరును జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ అభినందించారు .

# మక్కల కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**-రైతులకు ఇబ్బందులు కలుగొద్దు.**

**-కొనుగోలు చేసిన మక్కలను గోదాంకు వెంట వెంటనే తరలించాలి..**

**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక ప్రతినిధి ప్రవీణ్ రెడ్డి)మే-15

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మార్కెట్ యార్డులో మక్కల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పరిశీలించారు. మక్కల కొనుగోళ్లను వేగవంతంగా నిర్వహించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన మక్కల బస్తాలను వెంటవెంటనే గోదాంలకు తరలించి భద్రపరచాలని సూచించారు. శుక్రవారం జమ్మికుంట మార్కెట్ యార్డులోని మక్కల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి కొనుగోలు ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. అనంతరం రోజుకు ఎన్ని క్వింటాళ్ల మక్కలు కొనుగోలు చేస్తున్నారు. గన్ని బ్యాగుల కొరత ఉందా, రవాణా ప్రక్రియ ఎలా జరుగుతోందనే అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియలో జాప్యం చేయవద్దని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల కష్టం పంట రూపంలో వస్తుందని, అందువల్ల కొనుగోళ్లలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని అధికారులకు సూచించారు. లోడ్ చేసిన బస్తాలను వెంటనే గోదాంలకు తరలించాలని, గోదాంలో నిల్వ చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మార్కెట్ యార్డు పక్కన ఉన్న గోదాంను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గోదాంలో స్టోర్ చేస్తున్న మక్కల బస్తాల నిర్వహణను



పర్యవేక్షించి అధికారులకు తగిన సూచనలు చేశారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియను సమన్వయం తో నిర్వహించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ప్రతి బస్తాను సురక్షితంగా గోదాంలో భద్రపరచాలని, ఎప్పటికప్పుడు లిఫ్టింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న, హుజురాబాద్ ఆర్డీవో కే రమేష్ బాబు, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ మహమ్మద్ షహబుద్దీన్, తహసిల్దార్ వెంకటరెడ్డి తో పాటు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ లక్ష్మణ్ నాయక్.



రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మే 15,( సామాజిక తెలంగాణ ).

చేవెళ్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కాలే యాదయ్య కు జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఇరకుంటా తండా గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నియోజకవర్గ ఎమ్మెల్యే కాలే యాదయ్య నిండు నూరేళ్లు ఆరోగ్యంతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## గ్రంథాలయ వార్షికోత్సవ కార్యక్రమం




సామాజిక తెలంగాణ దోమ మండలం మే15

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం మండల విద్యాధికారి వెంకట్, లైబ్రేరియన్ నారాయణ ఆధ్వర్యంలో దోమ మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గ్యామనాయక్ మాట్లాడుతూ మండలంలో ఉన్న గ్రంథాలయాన్ని మండలంలో ఉన్న నాయకులు, విద్యావంతులు మండల ప్రజలు, విద్యార్థులు అందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఎంఈఓ వెంకట్ మాట్లాడుతూ పుస్తకాల పఠనం ద్వారా విజ్ఞానం దొరుకుతుందని మానసిక బలం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దోమ సర్పంచ్ శివకుమార్ రెడ్డి, వార్డ్ మెంబెర్ వెంకటయ్య, సొసైటీ మాజీ డైరెక్టర్ జె.వెంకటయ్య, గర్ల్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, ఉపాధ్యాయురాలు స్వాతి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఎంఆర్పి సిబ్బంది, గ్రంథాలయ లీడర్ నారాయణ, గ్రామ యువకులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## భువనగిరి లో డ్రగ్స్ కలకలం

**-బ్రౌన్ షుగర్ అమ్ముతున్న నేరస్తులను పట్టుకున్న పోలీసులు**

**-5లక్షలు విలువ గల డ్రగ్స్ స్వాధీనం**

**-కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలింపు**



భువనగిరి,మే 15 సామాజిక తెలంగాణ

శుక్రవారం మధ్యాహ్నం విశ్వసనీయ,సమాచారం మేరకు,భువనగిరి పట్టణం లోని ప్రభుత్వ,జూనియర్ కాలేజీ గ్రౌండ్లో డ్రగ్స్ అమ్ముతు న్నారని,తెలియగా ఎస్సై లక్ష్మీనరసయ్య సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించగా ఇద్దరు వ్యక్తులు అనుమా నాస్పదంగా తిరుగుచుండగా వారిని,ఆపి ప్రశ్నించగా వారి యొక్క,పేర్లు హబీబుర్రహ్మాన్ 48 సం /మరియు ఎస్.కె ఖాదిర్,30,వారి వద్ద 50 గ్రాములు బ్రౌన్ షుగర్ ను సీజ్ చేయడం జరిగిందని పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపారు ఇట్టి బ్రౌన్ షుగర్ విలువ సుమారు,5 లక్షలు ఉంటుందని దీనిని వీరు పశ్చిమబెంగాల్ మరియు బంగ్లాదేశ్ బార్డర్ వద్ద గల మాల్దా,జిల్లా నుంచి తీసుకు వచ్చి ఇక్కడ అధిక లాభాలకు అమ్ముతున్నారని తెలిపారు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రెండు సేల్ ఫోన్ లను నగదును రికవరీ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని అన్నారు. అదే విధంగా పట్టణం లో ఎవరైనా అనుమానస్పదంగా తిరిగే వారిని గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే డ్రగ్స్ గంజాయి లాంటి ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకొని వారిపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని తెలిపారు.

## రిసెప్షన్ ,వివాహ వేడుకలో పాల్గొన్న

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి**





సామాజిక తెలంగాణ పత్రిక మే16

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఎక్లాస్పురం గ్రామంలో జరిగిన రిసెప్షన్ వేడుకకు తుప్పత్రాల పాండురంగ గారి ఆహ్వానం మేరకు తుప్పత్రాల పాండురంగా మేనకోడలు రిసెప్షన్ వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మాల మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎక్లాస్పురం నరసింహులు, రఘు గౌడ్, దేవ బండ లక్ష్మన్న,ఎ వెంకటేష్, మల్లేష్ గౌడ్, వీరేష్ గౌడ్, యూత్ టౌన్ ప్రెసిడెంట్ డి సూర్యచంద్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కురువ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్.



కల్లూరు (మే 15), సామాజిక తెలంగాణ.

ఈ సందర్భంగా లబ్ధిదారులు గుగులోతు రాణియా - కాంతి దంపతులు మాట్లాడుతూ గతంలో మా యొక్క ఇల్లు అద్వాన పరిస్థితిలో ఉండేది. కాంగ్రెస్ పాలనలో మా నాయకులు ధరవత్ మోహన్ నాయక్ మమ్ములని గుర్తించి మాకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ చైర్మన్ ని శాలువాలతో సత్కరించారు.. అదేవిధంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కి మరియు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ కి జీవితాంతం రుణపడి ఉంటామని ఆనందాన్ని తెలిపారు...కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల ప్రభుత్వంలో పేదలకు ఇల్లు కేటాయిస్తామని చెప్పి మోసం చేశారు... కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రతి ఒక్క అర్హుడైన లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించి వారి కళ్ళల్లో వారి జీవితాల్లో ఆనందాన్ని నింపిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు అదేవిధంగా రాబోయే రోజుల్లో ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని చెప్పి చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ధరావత్ రవికుమార్, గ్రామ నాయకులు గుగులోతు గోబ్రియా, బానోతు బాలాజీ, ధరావత్ దేశ్యా, తదితరులు పాల్గొన్నారూ .

## శారదా అశోకవర్ధన్ మృతి పట్ల సంతాపం తెలిపిన వేద కుమార్

బషీర్ బాగ్, మే 15 (సామాజిక తెలంగాణ):

ఆకాశవాణి శ్రోతలకు, దూరదర్శన్ ప్రేక్షకులకు, తెలుగు సాహితీ లోకానికి ఆమె సుపరిచితమైన వ్యక్తి. నాటకాలు, నాటికలు, సంగీత రూపకాలు, పాటలు, నవలలు, కథల ద్వారా విశిష్టమైన సాహిత్య సేవ అందించారని, బాలసాహిత్య అభివృద్ధికి ఆమె చేసిన కృషి ప్రశంసనీయమని ప్రధాన సంపాదకులు, ప్రచురణకర్త, బాలచెలిమి వేద కుమార్ తెలిపారు. గత మూడున్నర దశాబ్దాలుగా బాలచెలిమితో ఆమెకు ఆత్మీయ అనుబంధం కొనసాగిందని ఆయన పేర్కొన్నారు. ఆమె రచనలు బాలచెలిమిలో ప్రచురితమయ్యాయని, బాలల సాహిత్య వర్క్‌షాప్‌లలో ఆమె అందించిన సహకారం, అనేక సందర్భాల్లో అందించిన మార్గదర్శనం చిరస్మరణీయమని తెలిపారు. పిల్లల సాహిత్యానికి అంకితభావంతో ఆమె చేసిన సేవలను ఆయన స్మరించుకున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## మానవత్వం చాటుకున్న మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ సభ్యులు

సామాజిక తెలంగాణ పత్రిక మే 16



జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ మడ్డిగుంట కాలనీ చెందిన చాకలి జయమ్మ ఌ నరసింహులు అనరోగ్య కారణం తో మంచంలో పడి ఉండి ఇల్లు గడవటానికి లేని పరిస్థితి హాస్పిటల్ చుపెట్టుకోవటానికి కూడా డబ్బులు లేని పరిస్థితి అప్పుల బాధతో కుటుంబ( పరిస్థితి) బాధకరంగా మారింది. ఆర్థికంగా ఎలాంటి జీవనోపాధి లేదని తెలుసుకున్న మనయొక్క సహాయం అవసరమని గుర్తించిన మన ఆపద్బాంధవ ఫౌండేషన్ సభ్యులు మన ఆపద్భాంధవులు సహాయం: 1000 మంది సైన్యం తరుపున సహాయం చేయడం జరిగింది .50 కిలోల బియ్యం 14రకాల నిత్యావసర సరుకులు ఌ కూరగాయలు. ఈ సహాయం అందజేయడానికి వెళ్ళిన గౌరవ ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్ పోలీస్ కానిస్టేబుల్ , సహయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు ఇది వెయ్యి మంది సైన్యం సహాయం. ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాస్, వి రవి, ఎం రాజేష్ కే వైకుంఠం,శ్రీహరి , 18 వ వార్డు కౌన్సిలర్ రఘు పాల్గొన్నారు .

## చేప మందు పంపిణీకి అగర్వాల్ సమాజ్ చేయూత తెలంగాణ అగర్వాల్ సమాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేంద్ర గోయల్

బషీర్ బాగ్, మే 15 (సామాజిక తెలంగాణ ) :




చేప మందు పంపిణీకి తెలంగాణ అగర్వాల్ సమాజ్ చేయూత అందించనుంది. హైదరాబాద్‌లో బత్తిని సోదరులు ఇచ్చే ప్రసిద్ధ చేప మందు పంపిణీ ప్రతి ఏటా మృగశిర కార్తె రోజున ప్రారంభమవుతుందని తెలంగాణ అగర్వాల్ సమాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేంద్ర గోయల్ వెల్లడించారు. తమ సమాజ్ సభ్యులు స్వచ్ఛందంగా ఇందులో పాల్గొంటారని చెప్పారు. చేప ప్రసాదం పంపిణీ కోసం శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ అగర్వాల్ సమాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేంద్ర గోయల్, శ్వాసకోశ వ్యాధులు, ముఖ్యంగా ఆస్తమా నివారణకు ఈ మందును వేలాది మంది ప్రజలు తీసుకుంటారన్నారు. జూన్ 8 , 9 తేదీల్లో హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో ఉదయం 8:30 గంటలకు ప్రారంభమై, మరుసటి రోజు రాత్రి వరకు నిరంతరాయంగా కొనసాగుతుందని వివరించారు. భక్తుల సౌకర్యార్థం దాదాపు 32 నుండి 34 ప్రత్యేక కౌంటర్లు, 40కి పైగా క్యూలైన్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో పంపిణీ కేంద్రం వద్దే చేప పిల్లలను విక్రయిస్తారని, పంపిణీ ప్రాంతంలో వెటర్నరీ వైద్యులు, మత్స్యశాఖ నిపుణులు పర్యవేక్షణలో ఉంటారని వివరించారు. ఈ సమావేశంలో మున్నలాల్ అగర్వాల్, చైర్మన్ , సలహాదారు సురేష్ అగర్వాల్, గోపాల్ మోర్, ఉపాధ్యక్షుడు సీఏ హరిగోవింద్ ప్రసాద్, కార్యదర్శి సీమా జైన్, కోశాధికారి సీఏ రాంగోపాల్ అగర్వాల్, మాజీ అధ్యక్షులు ఆర్.ఎన్.గుప్తా, మాజీ అధ్యక్షులు సురేష్ సింఘాల్, బత్తిని కుటుంబం నుంచి బత్తిని అమర్ నాథ్ గౌడ్, గౌరీ శంకర్ గౌడ్ , చంద్ర శేఖర్ గౌడ్ , షావ శంకర్ గౌడ్, సంతోష్ గౌడ్, అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**- యూరియా వాడకంపై మెళకువలు**
**సన్నరకాల సాగుకు సూచన.**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 15, (సామాజిక తెలంగాణ):

జైపూర్ మండల పరిధిలోని రైతు వేదికలో శుక్రవారం "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద్యాన శాస్త్రవేత్త డా. యు.స్రవంతి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియాను విచక్షణారహితంగా కాకుండా సమతుల్యంగా, పంట అవసరానికి అనుగుణంగా మాత్రమే వాడాలని ఆమె రైతులకు తెలిపారు. ప్రస్తుత మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులు సన్నబియ్యం రకాలైన ఆర్.ఎన్.ఆర్ 15048, కె.ఎన్.ఎం 1638, బి.పి.టి 5204, డబ్ల్యు.జి.ఎల్ 44, హెచ్.ఎం.టి సోనా, జై శ్రీరామ్ వంటి వరి రకాల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అధిక ఆదాయం కోసం పంటల మార్పిడి వైపు దృష్టి సారించాలని, ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ సర్పంచ్ కూన భాస్కర్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. శాస్త్రవేత్తలు నేరుగా రైతుల వద్దకు వచ్చి సలహాలు ఇవ్వడం చాలా ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రతి రైతు ఆధునిక పద్ధతులను అలవర్చుకొని మంచి దిగుబడులు సాధించాలని కోరారు. రైతు వేదికను సద్వినియోగం చేసుకొని అధికారుల సలహాలు తీసుకోవాలని ఆయన సూచించారు. రైతులు అడిగిన పలు సందేహాలకు శాస్త్రవేత్తలు సమాధానాలు ఇస్తూ మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శివలీల, వ్యవసాయ విస్తరణ అధికారి, ప్రజాప్రతినిధులు, స్థానిక రైతులు, మండలంలోని పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఎడ్యుకేషన్ వీక్ లో భాగంగా సిటీ సెంట్రల్ లైబ్రరీ లో లైబ్రరీ దినోత్సవం

**-పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే విద్యార్థులకు సహకారం అందిస్తాము.**
**-మేయర్ కొలగాని శ్రీనివాస్.**



(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక) మే-15

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ లో భాగంగా ఎడ్యుకేషన్ వీక్ లో భాగంగా ఐదవ రోజు లైబ్రరీ దినోత్సవాన్ని కరీంనగర్ లోని సిటీ సెంట్రల్ లైబ్రరీ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రసంగిస్తూ స్మార్ట్ సిటీ నిధుల ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే విద్యార్థులకు సహకారం అందిస్తామని తెలిపారు. 7కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించిన భవనం త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. నగర పాలక సంస్థ నుండి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడం లో ముందంటామని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సంపాదించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా,అడిషనల్ కలెక్టర్ తానాజీ వాకడే, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,స్థానిక కార్పొరేటర్,అధికారులు,సిబ్బంది,విద్యార్థులు మరియు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపాలిటీ చైర్మన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రియల్టర్ అలీం



భువనగిరి,మే 15 సామాజిక తెలంగాణ

భువనగిరి ,మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ జన్మదిన సందర్భంగా శాలువాతో ,సత్కరించి స్వీట్ అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రముఖ రియల్టర్ ఎండీ అబ్దుల్ అలీం ఈ సందర్భంగా వారు,మాట్లాడుతు నిరు పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉండే బర్రె జహంగీర్ సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో సదా వర్ధిల్లాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు..

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య

నందికొట్కూరు, మే 15 (సామాజిక తెలంగాణ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.25,126 చెక్కును నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామానికి చెందిన బట్టు శ్రీకాంత్కు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, సున్నంపల్లి శ్రీనివాసులు, గోకారి, అధికారులు పాల్గొన్నారు.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran<
printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor
P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com